R.No.M 3152.
LICENCE NO. 4.
Estd. 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 18 సంచిక 5 | శుక్రవారం - 31-1-47 - నెల్లూరు. | వెల 0—1—6

మద్రాసు ప్రభుత్వం ధూమపానాన్ని నిషేధించవచ్చు!

ఎక్సయిజు మంత్రి కోటిరెడ్డిగారు యీమధ్య మద్యనిషేధ ఉద్యోగులసభలో ఉపన్యసిస్తూ పొగాకుమీద ఎక్కువపన్ను వేయడం పొగత్రాగడాన్ని నిషేధించేందుకు ప్రథమచర్య అని ప్రకటించారు. పల్లెల్లో యువకులు ఎక్కువగా మద్యము, ధూమము పానము చేయుచున్నారు. ఈఅలవాటును మాన్పవలసియున్నది. దీనికి సంబంధించిన ఉద్యోగులు ముందు ఆదర్శంగా పైరెండు త్రాగుడులు మానవలెను. ప్రజాశ్రేయముకొరకు మద్రాసుప్రభుత్వము ధూమపాన నిషేధాన్నిగూడ అమలుపెట్టవచ్చు. దీనికి ప్రథమచర్యగా పొగాకుమీద అధికపన్ను వేయ వచ్చుననిగూడ తెలిపారు.

చేనేత పారిశ్రామికులకు కష్టాన్ని తెచ్చే కంట్రోలును సహించలేము

సహాయనిరాకరణే సాధనోపాయం కావొచ్చు

చెన్నరాష్ట్రి చేనేత పారిశ్రామికుల ప్రతినిధుల మహాసభలో యేకగ్రీవంగా తీర్మానించారు.

జనవరి 25, 26 తేదుల్లో నెల్లూరు పురమందిర మున జరిగిన రాష్ట్ర చేనేతకాంగ్రెస్ప్రతినిధుల ప్రత్యేక మహాసభ చెన్నరాష్ట్రములోని వివిధజిల్లాల నుండి ప్రతినిధులు సుమారు వెయ్యిమంది వచ్చారు. వెయ్యిమందిదాక ప్రేక్షకులు వచ్చారు. అనాడు అరుణోదయమయ్యేవరకు పురమందిరమే కాదు పురమంతా పచ్చపతోరణాలు, త్రివర్ణపతాకాలు, నాయకుల స్వాగతాలతో కళకళలాడిపోయింది. రాజకీయ చైతన్యంతో మూర్తీభవించిన చేనేతయువకుల యొక్కడచూచినా బృంద బృందాలుగా చూచేవారికి వుత్సాహం వెంరేగేట్టు కనిపించారు. వాలంటీరు దళాలు దారులుతీరి వచ్చినవారిని స్వీకరిస్తుంటే విజయంపొంది తిరిగివచ్చిన సైన్యసమూహాలను కౌగిలించుకొంటున్నవాలనిపించింది. వీరికందరికీ భోజన సౌకర్యాలు ప్రత్యేకంగా యేర్పాటుచేయబడ్డవి. ఈ కృషికంతా పట్టణ చేనేత కాంగ్రెస్‌వారిని అభినందించవలెను. ముఖ్యంగా తుమ్మచర్ల రంగయ్య, రామకృష్ణయ్యగార్ల శ్రమ ప్రశంసనీయము.

26 తేది వుదయం కార్యవర్గసమావేశం 4 గంటలసేపు జరిగింది. ప్రభుత్వ చేనేతవిధానంపై చర్చ జరిగినతర్వాత ప్రతినిధులసభలో ప్రతిపాదించుటకు ఒక చిత్తు తీర్మానాన్ని తయారు చేశారు. మధ్యాహ్నము 2 గంటలకు రాష్ట్రచేనేత కాంగ్రెస్ ప్రతినిధులసభ ప్రారంభమయింది. శ్రీ రామెర్ల రమాకాంతరావు (యం. యే.) గారు సభాధ్యక్షత వహించారు. రాష్ట్రసంఘ కార్యదర్శి ప్రగడ కోటయ్యగారు ఈక్రింది తీర్మానాన్ని ఉపపాదించారు

తీర్మానము.

"చేనేతబట్టల ధరలను కంట్రోలు చేయుటను గూర్చి ప్రభుత్వమువారి విధానాన్నిగూర్చి చర్చించడమైనది.

పదరు జీ. ఓ. వివరించినటుల చేనేత పారిశ్రామికులందరిని చేనేత సహకార సంఘాలలో చేర్చి తద్వారా చేనేతవస్త్రముల ధరలుతగ్గించవలయునని చేసిన నిర్ణయమును యీ మహాసభవారు ఆమోదిస్తున్నారు. అట్టి సంఘములు సుమారు 6 మాసములలో రాష్ట్రమంతటా యేర్పడి పనిచేయవలెనని యీ మహాసభవారి ఉద్దేశం.

ఈ సంఘములేర్పడు లోపల చేనేత బట్టల ధరలను కంట్రోలుచేయుటకుగాను యేర్పాట్లు అనగా మజూరి నిర్ణయ సంఘాలను యేర్పాటుచేసి మజూరీలను నిర్ణయించుట, స్టాంపింగు ఇన్‌స్పెక్టర్లను నియమించుట చిల్లర ధరలను ముద్రించుట మొదలైనవి అనవసరమని, చేనేత పారిశ్రామికులకు బాధాకరమైనదని యీ సభవారి నిశ్చితాభిప్రాయము. ప్రభుత్వమువారు తలపెట్టిన విధానము వలన లంచగొండితనము, అవినీతి హెచ్చుగును, పరిశ్రమ క్షీణించును. కనుక తాత్కాలికపు యేర్పాట్లను వెంటనే నిలుపుదలచేసి చేనేత సహకార సంఘములను యేర్పాటు చేయుటకు పూనుకొనవలెనని ప్రభుత్వము వారిని కోరుచున్నాము.

ప్రభుత్వమువారు పారిశ్రామికుల అభిప్రాయము లకు విరుద్ధముగా తాత్కాలికపు కంట్రోలు యేర్పాట్లను ప్రవేశపెట్టదలచినచో పారిశ్రామికులు తమ బాధలను తప్పించుకొనుటకుగాను సహాయనిరాకరణముచేయవలసివచ్చునని యీ సభవారు ప్రభుత్వము వారిని హెచ్చరించుచున్నారు.

ఈ తీర్మానమును అమలు పరచుటకు రాష్ట్రకార్యవర్గమువారికి అధికారమిచ్చుచున్నాము."

ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కోటయ్యగారు ఉత్సాహమైన ఉపన్యాసాన్నిచ్చారు.

ప్రభుత్వపు పొరపాటువల్ల మనమొక విషమ పరిస్థితి యెదుర్కోవలసివచ్చింది. ప్రభుత్వపు ప్రకటనలో (1) చేనేత సహకారసంఘాల్లో పారిశ్రామికుల చేర్చి ధరల పెరక్కుండాచేయాలని (2) ఈవేర్పాటు జరిగేటప్పటికి సుమారు ఆరుమాసాలైనా పడుతుంది కాబట్టి యీలోపుగ కూలీలను కంట్రోలుచేయాలని వున్నది.

సహకార సంఘాల్లోచేరడం చాల బాగుంటుంది. మనకు శ్రేయస్సు.

రెండోది కంట్రోలు. ఇప్పటికే ఒక కంట్రోలు వున్నది. అది అమలుజరగడంలేదు. అందువల్ల ఈ కొత్తపంథా అన్నమాట. ఈకొత్తమార్గం విపరీతంగా వున్నది. రాష్ట్రసంఘం ఒకటివుంటుంది. దానిలో 15 మంది సభ్యులుంటారు. వారికి కే. ప్ర. తాలూకా సంఘాలు సహకరిస్తవి. వీరంతాకలిసి కూలివింట్లి గుడ్డకు ధరనునిర్ణయిస్తారు. ఆధరలను వస్త్రాలమీద ముద్రిస్తారు. ఈముద్రలు వేసేందుకు ప్రతి 250 మగ్గాలకు ఒక స్టాంపింగ్ ఇన్‌స్పెక్టరుంటారు. అతని ఆఫీసు యెక్కడో ఒకచోట వుంటుంది. అతనివద్దకు యీ 250 మంది వెళ్ళి ఆయన యిష్టానుసారం ధర ముద్ర వేయించుకోవాలి. అంటే చేనేత పరిపాలనంతా ఆయన భావతత్వంమీద ఆధారపడి యుంటుంది. ఈ ఖర్చులకుగాను రూపాయకు దమ్మిడీ నుంకము. ఇదంతాకూడా చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వంవారు లేనిపోని బాధతెచ్చి పెట్టబోతున్నారు.

చేనేత వస్త్రాలకు కంట్రోలు లేవాలని 43 నుండి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. కాని మన ఒత్తిడివల్ల మనం నచ్చచెప్పడంవల్ల 46 వరకు గడిచిపోయింది.

కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు కోటాలు నిర్ణయించింది దేకాని ఆప్రకారం అందడంలేదు. అందులో మన రాష్ట్రానికి నిర్ణయించింది చాలతక్కువ. అదీ సక్రమంగా అందదు. నెలలో 10 రోజులకు చాలదు. రంగుల సంపకంగూడ అధ్వాన్నంగున్నది. బ్లాకు మార్కెటువాస్తి. ఇవన్నీ సవరించలేక కూలీకే ముప్పుతెచ్చిపెట్టారు.

మనం యెన్నిరకాలుగానో నేయాలి. ఏరకానికెట్ల నిర్ణయిస్తారో అగోచరంగా వున్నది. నా అభిప్రాయంలో కంట్రోలింగు అసాధ్యమేననుకుంటా. పరిశ్రమ స్వేచ్ఛగా నడవలేదు. మనకష్టం మించిపోతుంది. కావున నిలబడి సహకార నిరాకరణ చేయాల్సి వస్తుంది" అన్నారు.

తర్వాత ఇనమర్తి వీరభద్రరావుగా రుపన్యసిస్తూ కోటయ్యగారి తీర్మానాన్ని బలపర్చారు.

ఇ. కా. యీ తీర్మానంమీద పదుపుగు ప్రతినిధులుపన్యసించారు. మిల్లులు, రైల్వే, పోలీసు, డెక్కనులు అందరూకలిసి బ్లాక్‌మార్కెటుకో మాకును అమ్ముతున్నారు. లేకపోతే కొంతమందికి నెలపొడుగునా నేసేందుకు నూలు యెక్కడ ప్రాప్తమవుతున్నది? మిల్లుయజమానులు పత్రికలవాళ్ళనుసైతం చేసుల్లో పెట్టుకున్నారు.

నెలలో యెన్నిరోజులు పనిదొరుకుతుందో ఆ రోజులమీదే నెలకూలంతా పడుతుంది. కావున నెలకు పూర్తిపనివుండేట్టు నూలు సప్లయిచేస్తే దామాషాన కూలి దానంతటదేతగ్గిపోతుంది.

ఈ ప్రకారంగా అనేకమంది ప్రతినిధులు తీర్మానాన్ని తరిచి తరిచి ఉపన్యసించారు. 25 తేది యీ తీర్మానంమీద 15 మంది వుపన్యసించిన మీదట యింకను దానిమీద ఆలోచించుకొనేందుకై ఆ తీర్మానం చిత్తుకాపీని ముద్రించి అందరకు కాపీలు పంచబడ్డాయి. మరునాడు 28 తేది ఉదయం గూడ 10 మంది అధికారిక ప్రతినిధులుపన్యసించినమీదట సాయంకాలానికి వాయిదావేయబడింది. సాయంత్రం 4 గంటలు కొట్టబోయ్యేముందు తీర్మానాన్ని యేకగ్రీవంగా ఆమోదించారు. చిన్నచిన్న సవరణలు రాగా కోటయ్యగారు వాటికి సమాధానాలు అతి నైపుణ్యంగాచెప్పి ఉపసంహరింపజేశారు.

సరిగా సా॥ 4 గంటలకు సభముగియడంతోటే స్వాతంత్ర్యదీక్షను అందరూ పూనారు. అక్కల కోటయ్యగారు స్వాతంత్ర్యదీక్ష ప్రభావాన్ని అప్పటికప్పుడే కరిగించి చేనేత పల్లెములలోని మహాసభ ముందు పొరలపెట్టారు. —మా. వి.

వ్యవసాయకూలీలకు విజ్ఞప్తి

బంజరు భూములను భూవసతి లేనివారికి యిప్పించుటకు ఆందోళన చేయవలెను

మనదేశంలో కడు హీనస్థితిలోయున్నది వ్యవసాయ కూలీలే. పట్టణంలో పారిశ్రామిక కూలీలు సంఘబలములతో తమ హక్కులను నిలబెట్టుకొనుచున్నారు. కాని వ్యవసాయకూలీలు తమబాధలుతొలగించేందుకు కృషిచేయలేకపోవుట విచారకరము. విద్యలేకయుండుటయే దీనికి కారణం. ఇప్పుడైనను తమ కోర్కెలు నెరవేరేందుకు కూలీకాంగ్రెసు ప్రతిజిల్లాలోను స్థాపించుకొని ప్రజా ప్రభుత్వముద్వారా బంజరు భూములు, ఫారెస్టు, జమీందారీలలోనిభూములు సంపాదించుకొని, కనీసపు కూలిధర్మము నిర్ణయించే శాసనాలు త్వరలో అమలులోనికి వచ్చేటట్లు ఆందోళనచేసి తమ్ము తాము రక్షించుకోవలెను.

ప్రస్తుతం గుంటూరుజిల్లాలో రొంపేరు వగైరా ముంపుప్రదేశాలు, ఫారెస్టు బంజరులు వేల యకరాలు సాగుకు లాయకీగానుండి, వ్యవసాయం చేయబడకుండా యున్నవి. ఆభూములు మన కూలీలకు విక్రయించే హక్కులేకుండా, సహకార భూసంఘాలద్వారా మనం స్వంతంగా, సహకారంగా జిరాయితీ చేసుకొని జీవించేదానికి వసుపాయాలు చేయమని కోరియుంటిమి. త్వరలోనే ప్రభుత్వంగా యిందును గురించి నిర్ణయానికివచ్చి వ్యవసాయ కూలీలకు, భూమిలేని పేదరైతులకు సహాయపడుతుందని ఆశిస్తున్నాము. ఢిల్లీప్రభుత్వము వ్యవసాయకూలీల రక్షణకై విచారణసంఘాన్ని యేర్పరచబోవుచున్నది. ఈ సమయంలో మనలో బలం, మత కక్షలకు తావులేకుండా చేసుకొని, మన రక్షణకు వ్యతిరేకులుగా యుంటున్న కమ్యూనిస్టుల దుష్ప్రచారానికి లోబడక, మన వ్యవసాయకూలి కాంగ్రెసుసంఘాల నిలబెట్టుకొని పోరాడితిమా మనకు త్వరలోనే సర్వహక్కులు లభించగలవు.

కాన వ్యవసాయ కూలీలంతా ఒకటై సభ్యులుగా జిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసులోచేరితద్వారా తమ్ము తాము రక్షించుకో ప్రార్థన.

యలవర్తి వెంకటనరసయ్య,
ప్రధాన కార్యదర్శి,
గుంటూరుజిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెస్.

జయప్రకాశ్ ఆంధ్రదేశం వస్తారు

కాంగ్రెస్ సోషలిస్టుపార్టీనాయకుడు జయప్రకాశ్ నారాయణగారు మార్చి మొదటివారంలో ఆంధ్రదేశం పర్యటనచేస్తారని సదరు పార్టీ ఆంధ్ర శిష సంఘ సమావేశకర్త దుండి జగన్నాథంగారు తెలుపుతున్నారు.

అజాతశత్రు

— అభినయం —
రచయిత: శ్రీ చంద్రశేఖరశాస్త్రి.

రచన సులభశైలి, ముద్దులొలికే అచ్చతెనుగు పదాలు అక్కడక్కడా దొర్లించి అందంతెచ్చాడు కవి. గంభీరభావాలు మెఱుపుతీవెల్లా మెరుస్తున్నవి మెదడుకు మేతపెడుతూ. — ఆచార్య ఆత్రేయ.

82 పేజీలు : శుభ్రమైన తెల్లకాగితం : మూల్యం ముప్పావలా.

వి. వి. నాయుడు అండ్ సన్సు,
బుక్‌సెల్లర్సు, పబ్లిషర్సు, నెల్లూరు.

వెంటనే జమీందారీ రద్దు బిల్లు తెస్తూ పరిపాలన యిప్పుడే ప్రభుత్వంక్రింద మారవలెను

ఆంధ్రజమీన్, ఆంధ్రకిసాన్, ఆంధ్రయినాం, రాష్ట్ర కాంగ్రెస్ ఉపసంఘముల జాయింటు సమావేశ తీర్మానాలు

ఈ నెల 27, 28 తేదులలో మద్రాసులో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర జమీన్‌రైతుసంఘము, రాష్ట్ర కిసాన్‌సంఘము, యినాంసంఘము, రాష్ట్రకాంగ్రెసు జమీందారి వుపసంఘముల జాయింటు సమావేశము జరిగినది. తే 21 ది ప్రభుత్వం ప్రకటించిన ఎస్టేట్సు ల్యాండు రెవిన్యూబిల్లును రెండురోజులు చర్చించి యీ క్రింది తీర్మానముల చేసిరి.

యీ రాజధానిలోని జమీందారి, మొఖాసా, అగ్రహారం, శ్రోత్రియం, యినాం వగైరా మధ్యవర్తి విధానములన్నిటిని వెంటనే రద్దుచేస్తూ బిల్లు తీసుకరావలయునని యెంతో కాలముగా రాష్ట్ర రైతుకాంగ్రెసు, రాష్ట్ర జమీన్‌రైతుసంఘం, రాష్ట్ర యినాంరైతు సంఘం, రాష్ట్రకాంగ్రెసుసంఘం తీర్మానముల చేయుచూ కోరియున్నప్పటికిన్నీ కాంగ్రెసు యెన్నికల ప్రణాళికలో రైతులకు వాగ్దానము చేసియుండినప్పటికిన్నీ కాంగ్రెసు హైకమాండువారు ఆదేశ మిచ్చియుండినప్పటికిన్నీ, మద్రాసుకాంగ్రెసుప్రభుత్వమువారు వీటిన్నిటిని త్రోసిపుచ్చి జమీందారివిధాన రద్దుబిల్లును ప్రవేశపెట్టక పాతసూచనం ననుసరించి ఒక అసంపూర్ణమైన, వెంటనే ఆచరణసాధ్యముకాని ఎస్టేటు ల్యాండు రెవిన్యూబిల్లును ప్రవేశపెట్ట నున్నట్లు ప్రకటించినందుకు యీసభవారు తమ పూర్తి అసమ్మతిని తెలుపుచున్నారు.

నామకార్థపు జమీందారిరద్దు తీర్మానమును శాసనసభలో ప్రవేశపెట్టినంత మాత్రమున కేవలం కాలహరణమేగాని యేమాత్రము ఇతర ప్రయోజనముండదని యీ సభవారు అభిప్రాయపడుచు వెంటనే యీ బిల్లు వుపసంహరించుకొనుచు జమీందారి రద్దు బిల్లును యీ శాసనసభా సమావేశములోనే ప్రవేశపెట్టవలెనని యీసభవారు కోరుచున్నారు.

సదరు జమీందారి రద్దుబిల్లు అంగీకరింపబడి ఆచరణకు వచ్చులోపల ఆలస్యమగునుకాబట్టి ఇప్పటికే జమీందారి పరిపాలన అధ్వాన్నమై జలాశయములు చెడిపోయి రైతులనాదారులై ప్రపంచాన్ని కలవర పరచుచున్న ఆహారసమస్య నివారణకు యేమాత్రము వుపకరించకపోగా మరింత క్లిష్టపరిస్థితి కలుగజేయుచున్నది. కాబట్టి ఎస్టేట్ల పరిపాలన వెంటనే ప్రభుత్వముక్రిందకు తీసికొని సక్రమముగా పరిపాలించ వలసినదనికూడా ఈసభవారు కోరుచున్నారు. యే సందర్భములోనైనా ప్రజాభిప్రాయమును త్రోసిపుచ్చి జమీందారి రద్దుబిల్లును ప్రవేశపెట్టకపోయినంతల ఎస్టేట్ల పరిపాలననైనా పైనచెప్పిన ప్రకారం ప్రభుత్వముక్రిందకు మార్చి పరిపాలించవలెననియు అట్టి సందర్భములో సదరు పరిపాలనకు వీలగునట్లు ఈక్రింది సబ్‌కమిటీవారు సూచించిన సవరణలతో సదరు ల్యాండు రెవిన్యూబిల్లును సవరించవలయునని యీసభవారు కోరుచున్నారు.

మరియు యీ ప్రవేశపెట్టనున్న బిల్లులోకూడా 1936 సంవత్సరం మొదలుకొని ఎస్టేట్లక్రింద అన్వయించబడుచూ ఎస్టేట్సు ల్యాండు ఆక్టుక్రింద వ్యవహరించబడుచున్న యినాం గ్రామములన్నిటిని యీ ల్యాండు రెవిన్యూ బిల్లులోనుండి కావలయునని తొలగించుట అక్రమమనియు అన్యాయమనియు యీబిల్లు మూలసూత్రములకుగూడా భంగకరమనియు జమీన్ రైతులకంటె దుస్థితిలోనున్న 67 లక్షల యకరముల సాగుచేయు లక్షలాది యినాము రైతులకు తీరని అపకారమనియు అన్యాయమని ప్రభుత్వము వారు యినాం రైతులయెడ చూపినంతమాత్రపు దయ కరమునుగూడా కాంగ్రెసు గవర్నమెంటువారు చూపకపోవుట విచారకరమనియు అభిప్రాయపడుచూ యింతటనైనా సదరు ల్యాండు రెవిన్యూ బిల్లులో ఎస్టేటుక్రింద యిదివరకు తొలగించబడిన యినాములను ఎస్టేట్లక్రింద చేర్చవలసినదిగాకూడా కోరుచూ యీ సభవారు తీర్మానించుచున్నారు.

పైన పేర్కొన్న యినాం విషయములపేరాకు సదరు ల్యాండు రెవిన్యూ బిల్లులో అవసరమైన సవరణలు సూచించుటకు 1. ఆర్. వెంకటసుబ్బారావుగారు (అడ్వకేటు) 2. నాగినేని వెంకయ్యగారు 3. నెల్లూరు వెంకట్రామానాయుడుగారు 4. గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు 5. గ్రిద్దలూరు శంకరయ్యగార్లను వుపసంఘముగా నియమించడమైనది. వారు సవరణ సూచనలు తయారుచేసి రేపుపదయం 8 గంటలకు జరిగబోవు యీ జాయింటు సమావేశములో ఆమోదమునకు పెట్టవలసినదిగా కోరడమైనది.

—— —మా. వి.

ఎస్టేట్సు ల్యాండు రివిన్యూ బిల్లులో జరగవలసిన మార్పులు

3 సెక్షన్:— ఈ బిల్లునుండి తీసివేసిన ఇనాము మొఖాసా మున్నగు గ్రామాలనుగూడ తిరుగా యీ బిల్లులో చేర్చవలెను. ఈ మధ్య వ్యతిరేకంగావచ్చిన హైకోర్టుతీర్పు అన్వయించని విధంగా సవరించవలెను.

7 సె:— భూమిమీదవుండే మాత్రమే పంట శిస్తుకు మొదటి చార్జిగా వుండవలెను.

9 సె:— 1802 సం॥ నాటి శిస్తు నిర్ణయించడంలో యేసందర్భంలోను ప్రక్క గవర్నమెంటు గ్రామాలలోని 1810 సం॥ నాటి శిస్తుకు మించరాదు.

12 సె: బంజరు భూముల జమీందారు యిష్టం వచ్చిన వారికి యివ్వవచ్చును అనడంలో లోపాయికారీగా ప్రిమియం తీసుకోవడానికి ఆస్కారం వుంటుందిగాన అట్టి బంజరులను గ్రామపంచాయితీల పంచాలో భూమిలేని వ్యవసాయకూలీలకు యివ్వవలెను. మరిన్నీ అవి రైతుల శిస్తుదారీలకు యాలంబద్ధనిగావున్నప్పుడు ఆ రైతు వద్ద 1802 సం॥ నాటి శిస్తు మాత్రం చెల్లించుకొని ఆ రైతుకే పట్టాకు యివ్వవలెను గాని యితరుల కివ్వరాదు.

13 సె: బంజరు భూముల యితరులు అనుమతి లేకుండా యిదివరకే ఆక్రమించుకొని వున్నప్పుడు గ్రామానికి యిబ్బందిలేని పక్షంలో ఆక్రమణదారును వెళ్లగొట్ట నవసరములేదు. అతనికే పట్టాకు యివ్వవచ్చును.

15 సె III:—సాముదాయిక భూములు 1908 నుండిగాక 1802 కు తర్వాత యితరులకు యిచ్చివున్నా చెల్లకూడదు.

20 సె.—ఫారెస్టు పంచాయితీలు పనిచేయునప్పుడు మరొక పంచాయతీని ఏర్పరచవలసినదేగాని ప్రభుత్వ స్వాధీనం చేసుకోరాదు. పంచాయితీలు ఎలెక్షన్ ద్వారానే నిర్ణయించవలెను.

21 సె:—ఫారెస్టు రిజర్వులలో పశువుల మేపు కొనే హక్కును ఏపేదించరాదు.

22 సె:— 20 సె. చెప్పిన అడవులను ఫారెస్టు ఆక్టు అమలు పరచరాదు.

24 సె:— సీటివసతుల విషయంలో చేంమక్కలో వున్న వంటకాల్వల రిపేరుతప్ప మరే మరమత్తున్నూ రైతు నెత్తిన మోపరాదు.

31 సె:— ఏ సందర్భంలోను పట్టాభూములలోని చెట్లమీద సర్వహక్కులు రైతుకే వుండవలెను. ఏ మినహాయింపులువుండరాదు.

37 సె:— సర్వే ఖర్చులు రైతులు భరించనక్కర్లేదు.

40 సె:— 9 సె. చెప్పినట్లు ఏ సందర్భంలోను భూమిశిస్తు ప్రక్క రైత్వారీలోని 1810 సం॥ శిస్తుకు మించరాదు.

46 సె:— సెటిల్‌మెంటు ఖర్చులుగూడ రైతు భరించనక్కర్లేదు.

48 సె:— తాత్కాలిక పట్టాల్లో ఇప్పటిరేట్లుండరాదు. 1802 నాటి శిస్తును సుమారుగా గవర్నమెంటే హంగామిగా నిర్ణయించవలెను. వీటికిగూడా 1908 ఆక్టు ననుసరించిగాక యీ కొత్తచట్టాన్ననుసరించే వసూలు జరుగవలెను.

53 సె:— పట్టామార్పులకు ఫీజుమేమీ వసూలు చేయకూడదు.

60 సె:— రైతు కోరకపోయినా నిర్బంధంగా రైతు అనుభవాన్నిబట్టి భూములన్నీ ఏకపట్టా క్రింద చేయవలెను.

67 సె:— కరణం లెక్కలు వుంచినందుకు ఫీజుమేమీ రైతులు యివ్వనక్కరలేదు.

71 సె: ఆయా ప్రదేశాల మహసూళ్లకాలాన్నిబట్టి 4 వాయిదాలకు తక్కువలేకుండా శిస్తు వాయిదాల నిర్ణయించవలెను.

75 సె:— వివరాలు లేకుండా రశీదులిస్తే పూర్తిగా చెల్లినట్లే యెంచవలెను.

76 సె:— రైతు చెల్లించు శిస్తు ఫలాని ఫసలీకి అని చెప్పనప్పుడు హాల్ ఫసలికి చెల్లువేసుకోవలెను.

78 సె:— శిస్తు ఆగ్రామములోనే చెల్లించవలెను.

89 సె:— జప్తుకు మినహాయించిన వాటిలో ఆ సంవత్సరం వ్యవసాయం జరగడానికగు ఖర్చులకుగా కొంతధాన్యాన్నిగూడ మినహాయించవలెను.

91 సె:— జమీందారు ఉదాసీనంవల్ల జలాధారాలు మంచిస్థితిలో లేనందున పంట నష్టమైనప్పుడు, పైరు పెట్టడానికి వీలులేనప్పుడుగూడ శిస్తుమినహా వుండవలెను.

92 సె:— శిస్తురిమిషన్ రైత్వారీలో జరుగుతున్న ప్రాసీజరునే అనుసరించవలెను. శిస్తు మజరాకు సంబంధించి యే ఖర్చులున్నూ రైతు యిచ్చుకోనవసరం లేదు.

97 నుండి 104 సె వరకు:— ఈ సెక్షన్లలోని పద్ధతి గత 15 సం॥లుగా నిరుపయోగం అయింది కాబట్టి దాన్ని రద్దుజేసి జలాధారాలన్నీ ప్రభుత్వమే స్వాధీనముచేసుకొని తమ పి. డబ్ల్యు. డి. శాఖద్వారా వెంటనే పాతజలాధారముల పూర్తిగా రిపేరు చేయించవలెను, కొత్తవి నిర్మించవలెను. జలాధారముల మరామత్తు వగయిరాల విషయంలో జమీందారుకు యేవిధమైన సంబంధం వుండకూడదు.

106 సె:— పాత జలాధారముల మరమత్తు చేసినప్పుడు శిస్తు హెచ్చించరాదు. కొత్తవి నిర్మించినపుడుగూడ వాటర్‌రేటుతోచేరి 1802 సం॥ శిస్తుకు మించరాదు.

108 సె:— ఈసెక్షన్‌క్రింద ఖర్చులు రైతులు యివ్వనక్కరలేదు.

113 సె:— దశబంధం చెరువుల క్రింద శిస్తులు జమీందారే అనుభవిస్తున్నారు గాన అతడే మరమ్మతు చేయ బాధ్యుడు కాన వీటిని గూడా ప్రభుత్వమే రిపేరు చేసి జమీందారువద్ద రాబట్టుకోవలెను.

116 సె:- అయకట్టు పెంచడంలో రైతుల అనుమతిగూడా వుండవలెను.

118 సె:— యే పల్లపుభూమికిగాని నీటివసతి లేనప్పుడు తహశీల్‌దార్ తనిఖీచేసి మెట్టకుమార్చవలెను.

126:- జిల్లాట్రిబ్యూనల్‌లోని అనధికారసభ్యులు ఆజిల్లా శాసనసభ్యులచే యెన్నుకొన్నవారుగా నుండవలెను.

127 సె:— తకరారున్న సందర్భంలో రైతు కోరినంతటగాని, కలెక్టరు స్వతహాగాగాని ఆ రికార్డును తెప్పించి ట్రిబ్యూనల్ యెదుట పెట్టవలెను.

130 సె:— ఆక్రమణల విషయంలో 12 వ సె. చెప్పిన విధి ననుసరించవలెను. మామూలు పరిస్థితిలో ఆక్రమణదారునిమీద అపరాధం విధించరాదు.

132 సె:— రైతు అనాయిక సిగానే యీఆస్తుకు భిన్నంగా నడిచాడనే కారణంతో రైతును దండనార్హునిగా చేయరాదు.

134 సె:— ఈ చట్టప్రకారం జారీగావించిన నోటీసుల రైతుకు స్వయంగానే జారీగావలెను.

—[illegible] 5 వ పేజీలో.

NoW
We offeR
!

STANDARD / POPULAR / SPECIAL — — TOOTAL TIES
GIRL COMPACTS / WATCH STRAP — PLASTIC
IMPERIAL / EVERLAST — — AMERICAN FOUNTPENS
ALL VARIETIES — — ELEGANT HATS
ALL SIZES — — CLIMAX COLLARS
AND
OTHER NOVELTIES
ELEGANT STORES, NELLORE.
Please Watch our Next AD.

లోకాభిరామాయణం

చుండి జగన్నాథం

అబ్దుల్లా అభిప్రాయం అరబులదికాదు.

అబ్దుల్లా సాహెబ్ అరేబియాలోనుంచి గావించిన ప్రకటన మాకు ఆశ్చర్యాన్ని కల్గించలేదు. అబ్దుల్లారాజు బ్రిటిష్‌ప్రయోజనకారి. ట్రాన్స్‌జోర్డాన్ (అరేబియాలో పాలస్తీనాప్రక్కన దీవిఉపని) స్థానంలో అబ్దుల్లాని ప్రతిష్ఠం బ్రిటిష్‌కల్పితం. ఆతడు విస్పష్టంగా ఆంగ్లమానవపుత్రుడు. అతని ప్రకటన ఆంగ్లానందదాయకమే.

అయితే అబ్దుల్లాఅభిప్రాయం అరబ్బుల అభిప్రాయంకాదు. అరబ్బీరాజ్యాలు, టర్కీ, పర్షియా, ఉత్తరాఫ్రికా ముస్లింరాజ్యాలు ఏకం కాలేవు. బ్రిటిషు బూటకం వారికి అందరికీతెలుసును. పాలస్తీనా, పర్షియాలకు స్వామిభక్తంగదా! అబ్దుల్లా ఆంగ్లమానవం లోకవిదితంగదా!

అబ్దుల్లాప్రకటనను సిరియా (అరేబియా) అంగీకరించదు. అంగీకరిస్తే సిరియాలోకి యూదుల వలస వెంటనే ఆరంభంకాగలదని సిరియన్లభయం. అరబ్బీ సమితి పాలస్తీనావిషయమై, ఆంగ్లరాజ్య తంత్రాన్ని ఎదిరిస్తున్నది. అది ఆంగ్లమానవ అబ్దుల్లా ప్రాతిపదికను అంగీకరించదు. ఒకప్పుడు సిరియాను ట్రాన్స్‌జోర్డాన్‌తోకల్పి విశాల సిరియాలో ఆంగ్లానుకూల స్థావరం ఏర్పాటుచేయవలెనని బ్రిటిష్ తంత్రజ్ఞులకు ఒక దుస్సంకల్పం పుట్టెను. బుద్ధికుశలంగల్గిన సిరియన్లు ఆ మాయోపాయమును అటంకపరచినారు.

ఈఅప్షలో మరొక 'స్వతంత్ర' నాయకుడు అబ్దుల్‌రహమాన్ మహ్మపాషా, ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా, భారత ముస్లింలీగ్‌వియంత, బర్మాసైనాటికి కొండప్రాంతాల నాయకులూ అంతా ఒకే బడిలో చదువుకున్నారని తెలిసింది.

మతము వేరైతేను ఏమోయి జాతి వేరైతేనేమి దేశం భిన్నమైతేనేమి ప్రయోజనం ఏకమైతే స్వార్థమన్నది లేచి, పెరిగి, ప్రాతితమై రాణించునోయి! (శ్రీ. శే. కవిస్మృతికి అపచారం తలంచలేదు. పాపము శమించుగాక!)

ఇంతేగాక, అబ్దుల్లా ప్రకటనను ఆంగ్ల-టర్కీ కుట్రగావర్ణించి, మాస్కోరేడియో విపరీతప్రచారం గావించినది. ఇందులో కొంతనిజం ఇమిడివుంగావున్నదని విషయజ్ఞుల అభిప్రాయం.

కొంతకాలంగా సోవియట్‌రష్యా మధ్యప్రాచ్యంలో స్థిరమైన నిలయముకొరకు పోరాడుతున్నది. అరేబియాలో తెలనాలో స్నేహసంబంధను ప్రకటించి. అరేబియాకో 'తెల్లవారి కపటనాటకములను వెల్లడిస్తూ రష్యారేడియో కాలక్షేపం చేస్తున్నది. అబ్దుల్లావిధానం అరేబియాకో మధ్యప్రాచ్యంలో తమ ప్రాబల్యాన్ని నిర్మూలించడానికిగాను బ్రిటిష్ రాజకీయవేత్తలు కల్పించిన కపటనాటకమనీ, ఇందులో టర్కీ హస్తలాఘవం కలిసిందనీ రష్యన్లకు గట్టి అనుమానం.

అంతేగాక భారత పాకిస్థాన్ ఉద్యమం తమకు ప్రయోజనకారిగా చేసుకొనే ఆలోచనలో రష్యావుంటపుండగా, బ్రిటిష్ ప్రేరేపణలో అబ్దుల్లా అరేబియాకోనుండి దానిని లాగివేస్తారా? ఇది ఎంత అకస్మికమో, అంత ఉపద్రవకరం. బ్రిటిషుకుట్ర! టర్కీమోసం! క్యా తువారీఫ్ (కామ్రేడ్)!

నేతాజీ మహిమ

నేతాజీబోస్ జన్మదినం 1897 జనవరి 23. ఆయనజీవితం దేశానికి అంకితమైపోయింది. సారకాలంలో మహిమాన్వితుడైన రాజకీయజీవి. నూటికి మారుపాళ్లు శ్రీ॥ శే॥ దాస్ శిష్యుడై తిలక్‌వారసుడై పక్కా రాజకీయవాదియై, తంత్రమును తంత్రముతో, శక్తిని శక్తితోఎదుర్కొని ప్రతిభాశాలియై బ్రిటిషు సామ్రాజ్యాన్ని బుగ్గిపాలుచేయడానికి సరాసరి కదనరంగంలోకి దుమికిన విప్లవమూర్తి నేతాజీ.

మనల్ని ఎన్నికలలో గెల్పించింది శ్రవణానందం పీఠరన ప్రధానం అయిన ఆ మహామహుని భారతగాథ. ఆ భారతం పురాణం, బోస్‌భారతం నిజం. అది అన్నదమ్ములకు కలహం. యిది 45 కోట్లను యింకా యితరులను విశాలభారతాన్ని అంతా యేకం చేసిన స్వతంత్రభారత మహాసంగ్రామాన్ని వర్ణించే భారతం - బోస్ జన్మదినం పర్వదినం గాగడించిరి.

త్యాగరాజును మరువలేము

త్యాగయ్యను మనం యింకా మరచిపోలేదు. త్యాగబ్రహ్మకు ఉత్సవాలు జరుపుతున్నాం. అది కొంతనయం.

త్యాగరాజు, పోతరాజు, గోపరాజులను గన్న మన జీవగడ్డ గట్టిదేవ కలిగినదే అవుండవలె. వారు కళావిదులు, సిద్ధపురుషులు. సంగీతమును అంత ఉచ్చస్థాయికి తీసుకపోగల్గిన కళానిధికావడం త్యాగయ్య ప్రతిభ. మన అదృష్టం. భక్తి త్యాగయ్య మార్గం. నేవ అభినవకళాదిరి మార్గముకావచ్చును. మూలము కళ.

నాగరకత జీవించివున్నంతవరకు సమాజంలో కళ శాశ్వతమై స్థానంగల్గి అతోదికంగా పెంపొందగలదు.

అభ్యుదయ రచయితలే విప్లవకారులు

అభ్యుదయ రచయితలకూటం విశాలతరమై, విశాలతమమై అబ్బాస్ మొదలు విశ్వనాథవారివరకు తక్కుంగల అనేకులైన పురా, నవ్య రచయితలకు స్థానమిస్తేంది. ఇస్తున్నది. ఈకూటమను స్థాపించి దాని కంట్రోల్‌చేయబూనిన పార్టీప్రచారానికి ఇక వీలుగాదు. క్రమేణా ఇది రచయితలసంఘమైపోతుంది. పార్టీ ప్రయోజనంలేవన అభ్యుదయంకూడా పోతుందా?

పోతుందో, పోదో మేము చెప్పజాలము. యింత వరకు అభ్యుదయస్వరూపం అగోచరం. ముందు గోచరమైతే చూదాం.

ఒకమాట న్యాయంగాతోస్తుంది. కేవలం రాజులు, రాణులు, సిద్ధాంతములు కథావస్తువులు కావడం సరిపోదు. ప్రజలు, వారిపోరాటములు, సమాజము, మున్నగు విషయములపై రచయితలధ్యానం లగ్నం కావలెనని అనడం నిర్వివాదాంశమైన అభ్యుదయ మార్గమని మామతము దీనినిఅనుసరించి, భావంలో భాషలో, శైలిలో నూత్నపోకడలు పోయేవారు అభ్యుదయ రచయితలు. మళ్ళీ మాట్లాడితే విప్లవ రచయితలు!

పరిషత్తుమీద చర్చిలుదాడి

పరిషత్తులో పిందుకొలపు కన్నులపండువుగా వున్నది. ఏకపక్షంగా లీగ్ మినహా, దేశంలోని అన్నిమతములు, తెగలవారు పరిషత్తులో ప్రాతినిధ్యం పొందివున్నారు. పరిషత్తు ప్రథమ సమావేశానికి 80 మంది ముస్లిములకుగాను నల్గురు వచ్చారు. సిక్కులు అయిదుగురూ వచ్చారు. ఏడ్గురు క్రైస్తవులలో ఆర్గురువచ్చారు. (ఇందులో ఒకరు వెనుకబడిన జాతుల ప్రతినిధి). ఆంగ్లో-ఇండియన్లు ముగ్గురూ, పార్శీలు ముగ్గురూ వచ్చారు. 33 గురు హరిజనులకుగాను 30 మంది వచ్చారు. 160 మంది హిందువులలో 155 మంది వచ్చారు.

మొత్తం 296 మంది సభ్యులు. 210 మంది హాజరైనారు.

జనవరి 20 వ పరిషత్తు సమావేశమైనపుడు, బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్ష పీఠంనుండి పై అంకెలవివరం వెల్లడించి, బ్రిటిష్ పార్లమెంటులో పాత్రమాల్యలార్డ్ చర్చిల్, గో-దేర్-వైమరాదొర పరిషత్తునుకూర్చి పల్కిన పచ్చి అబద్ధాలను ఋజువు చేసినారు. దొరలు మన పరిషత్తును 'హిందువుల ముఠా' అనీ, 'సవర్ణుల కూటం' అనీ అడిపోసినారు.

కూటములు, ముఠాలు ఏర్పరచడము ఆంగ్లబుద్ధికి సహజముగనక, 'ఆత్మవత్ సర్వభూతాని' అనో యుండికాబోలు! యూరప్‌లో చర్చిల్, అమెరికాలో డల్స్ ఉభయులు నిత్యంచేసే ప్రచారం, పన్నెకుట్ర ఏమిటిది? జర్మనీనిచీల్చి బెల్జియం, హాలెండు, ఫ్రాన్సు దేశాలతోకల్పి సంయుక్త యూరప్‌కోటకట్టి, సోవియట్‌రష్యాను ఎదిరించవలెనని చర్చిల్‌ద్వారా ఆంగ్లేయులు ప్రయత్నం చేస్తున్నారు. ఎలిజబెత్ రాకుమారిని గ్రీక్ రాకుమారునికి యిప్పించి, గ్రీస్ రాజ్యంలో బ్రిటిష్ రాజ్యపీఠానికి స్థిరమైనస్థానాన్ని పొందవలెనని ఆంగ్లేయుల ఆలోచన. ఇందుకు చర్చిల్ అవసరమే.

పైకి దొంగమాటలు చెబుతున్నారు. దొంగవేషాలు వేస్తున్నారు. ఫీల్డుమార్షలు మాంట్‌గోమరీని మర్యాదగా స్టాలిన్ సత్కరించడం, ఆంగ్ల-రష్యా సంధిపత్రం యింకా అమలులోవున్నదని స్టాలిన్-బెవిన్ కూడబలుక్కొని ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకోవడం - ఇదంతా అభినయం.

అమ్మ పెట్టదు - అడుక్కు తిన్నీదు

——////——

పరిశ్రమలయెడ వెంకటగిరి రాజాగారి ఉపేక్ష.

తప్పపాడు చుట్టుప్రక్క గ్రామాదులు వెంకటగిరి యెస్టేటుకోనివి. యీగ్రామాదుల పొలములో రైతుం పట్టాభూములలో రాతిపలకల గనులున్నవి. మైనింగ్ ఆక్టుప్రకారము రైతుకు హక్కులేదని రాజాగారి వాదము—

సదరు గనులను, కంట్రాక్టుపద్ధతిలో ఎవరికైనా యిచ్చుగాని, లేక వారిప్రతినిధులద్వారా పర్మిట్లు యిచ్చుటగాని, జరిగినచో, ఆగనులవల్ల రాష్ట్రీయ వర్తివాండ్లు, పలకలను తయారుచేయు కూలీలు, సదరు పలకలను యెగుమతిచేయు వ్యాపారస్తులు బహుళ కొన్ని లక్షలమందికి జీవనోపాయము కలుగును. రాజాగారికిని బహులాభదాయకము.

మార్కాపురం, కేతగుడిపిఅగ్రహారము చుట్టుప్రక్కలవున్న సుమారు 20 గ్రామాదులు, రాతిపలకల పరిశ్రమవల్లె యెంతో ఉన్నతస్థితికివచ్చారు.

మైకాగనులకు గూడూరుతాలూకా ఎంతప్రసిద్ధియో, రాతిపలకల గనులకు యీ పొదిలెతాలూకా అంత ప్రసిద్ధి. ఎస్టేటువారు స్వయముగా పర్యటనచేసి యీ పేదతాలూకాను తమ దృష్టిలోవుంచుకొని యీపరిశ్రమకు సంపూర్ణసహకారమును యిచ్చి పనులను ప్రారంభించినచో ఈకఱవురోజులలో పేదవాండ్లను రక్షించిన వారగుదురు. లేదా జమీందారు వుపేక్ష చేసినచో, నేటి జాతీయప్రభుత్వమైనను యీపలకల మొదలను ఆక్రమించి యీపలకల పరిశ్రమను ప్రారంభింపదురని ప్రార్థించుచున్నాము.

—నేరెళ్ల సాంబశివయ్య.

ఆదివెలమ సంఘం, నెల్లూరు

గూడూరు చంద్రశేఖరరావు, వల్లూరు సుదర్శనమ్మగార్లకు గూడూరులో 24 తేదీ జరిగిన వివాహ సమయమున పై సంఘమునకు విరాళముగా ఉభయ పక్షములవారు రు 50 లు యిచ్చినందుకు కృతజ్ఞులము. వధూవరులకు శుభములు చేకూరుగాక!

—కార్యదర్శి - ఆదివెలమసంఘం.

పాతపాడు: మాగ్రామానికి 12 మైళ్ల దూరం కోటా వున్నదే. అందరకూ అనూహంతా అందుతున్నదా?

—మస్గం.



ఇన్నాళ్లకి - ఈనాటికి.

పురోహిత్ శ్వాసహరి: దీనిని వ్యాధిఆరంభదశయందే వాడిన యెడల గళ్ళనడిరోపును పూపిరి ఆడకుండుట తగ్గిపోవును. అజీర్ణము తొలగును, జీర్ణశక్తి వృద్ధి అగును. బలమువచ్చేకొద్ది పూపిరి తిత్తుల బలపడి పుబ్బసమువ్యాధి మాయమగును.

శ్వాసహరి: (నల్లవర్ణం ప్యాకింగుగలది) పుబ్బసము, కష్టముగా శ్వాసవిడుచుట, పుదయం పూటవుండు దగ్గు, చిరకాలముగా నాటుకొనియుండు రొమ్ముపడిశము, వీటిని హరించును.

పుల్రేపులతోకూడిన అజీర్ణముకు (యెర్రని ప్యాకింగుగల) శ్వాసహరి కాంపౌండు మిక్కిలి వుపయోగకారిగావుండును.

3-6-12 బొమ్మల డబ్బాలవెల రు 3—6—0, 5—12—0, 10—0—0 లు మాత్రమే. అందరు కెమిస్టులవద్ద దొరకును. తయారుచేయువారు

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,
కొల్హాపూర్.

PUROHIT
SHWAS-HARI
DOCTOR'S REMEDY FOR Asthma

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చప్పు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7—0—0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
188 కాకర్లవారివీధి, నెల్లూరు.

ప్రమేహభాస్కర (రిజిష్టరు)

సమస్త సుఖవ్యాధులు, మేహవాతలు, గ్రంథులు, వ్రణములు, కరిమేహము, ప్రారంభకుష్ఠు మున్నగు వ్యాధులను హరించుటలో వజ్రాయుధము. గుణహీనమని ఋజువుచేయువారికి రు 100/లు బహుమానము. మాకేపిరాగు ఉచితముగానంపబడును. వెం (1వెం) 120 మా. రు 8—0—0 లు పోస్టుఖర్చులు వగైరా ప్రత్యేకము.

అడ్రస్:—విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.

సిల్కుల ధరలన్నీ తగ్గిపోయినవి!
మీయింటికే అందుబాటులోకే వచ్చినవి!!

ఇక మీ యాలస్యమే

★

ప్రొప్రయిటర్సు,
రాయపరపు శంకరయ్య & సన్సు
టంగుటూరు ::

శ్రీ
రామకృష్ణ స్వదేశీవిలాస్సు
నెల్లూరు.

జమీన్‌రైతు

వ్యయ, మాఘ, బహుళ చతుర్దశి
31-1-1947 :: శుక్రవారం.

జమీందారీబిల్లు

2

ఆంధ్ర జమీందారీ, ఇనాందారీ, కిసాన్ కాంగ్రెస్, రాష్ట్రకాంగ్రెస్ జమీందారీ సబ్ కమిటీ, వీటి జాయింటు సమావేశము మద్రాసులో 27, 28, 29 తేదీల్లో జరిగి దీర్ఘంగా చర్చించి నిర్ణయించిన తీర్మానములను స్థలాంతరమున చూడనగును.

వారు, నాయకర్షపు జమీందారీరద్దు తీర్మానము ప్రవేశ పెట్టినందున కాలహరణమే గాని యేప్రయోజన ముండదనియు, కావున యీ ల్యాండు రివిన్యూబిల్లును ఉపసంహరించుకొంటూ యీ శాసనసభలోనే జమీందారీ రద్దుబిల్లును ప్రవేశపెట్టవలయుననియు, అది ఆచరణకు వచ్చుటకు ఆలస్యమగును గాన యిప్పటికే ఎస్టేట్లలోని జలాశయములు శిథిలములై ఆహారోత్పత్తి క్షీణమై రైతులు దుస్థితిలో నున్నారుగాన ఎస్టేట్ల పాలనను వెంటనే ప్రభుత్వముక్రిందకు తీసుకొని పరిపాలించవలెననియు, ఒకవేళ యేకారణము చేతగాని ప్రజాభిప్రాయాన్ని త్రోసిపుచ్చి యీ ల్యాండు రివిన్యూబిల్లునే ప్రవేశ పెట్టేయెడల యెస్టేట్ల పరిపాలనవైనను జమీందార్లనుండి మార్చి ప్రభుత్వముక్రిందకు తీసుకొని తమ కమిటీ సూచనలతో యీ బిల్లును ప్రభుత్వ పరిపాలనకు అనువగునట్లు సవరించ వలసిన దనియు, బిల్లునుండి మినహాయించిన యినాములను తిరుగా యీబిల్లులో చేర్చవలసిన దనియు తీర్మానించిరి.

వీరి కోర్కెలు సమంజసంము, సక్రమమైనవి. ఈనాడు రద్దుతీర్మానమును శాసనసభా మోదమునకు పెట్టుట కేవల కాలహరణమే గాని ప్రయోజనములేదు. దానికిబదులు బెంగాల్ ప్రభుత్వంవారు జేసినట్లు రద్దుబిల్లునే ప్రవేశ పెట్టి, జమీందార్లకిచ్చు పరిహారములను నిర్ణయించుటకొరకు ఉపసంఘాన్నివేసి, ఇది ఆచరణకువచ్చులోపల కాలహరణంలేకుండా వెంటనేపరిపాలనను ప్రభుత్వంక్రిందకు మార్చుట అవసరము. అంతేగాని తాత్కాలికపట్టాలు, తాత్కాలిక శిస్తురేట్లు ఒకవేళ యిప్పుడు ఆచరణకువచ్చినా 1802 నాటి శాశ్వతశిస్తులు నిర్ణయించుటకు యెస్టేట్లన్నీ సర్వేఅయి, సెటిల్‌మెంటు ఆగుటకు అధమం యే పది సంవత్సరాలైనా పట్టును మన మంత్రివర్గపు ఆలోచనప్రకారం యీ దినం శాసనసభలో రద్దుతీర్మానం ఆమోదించినా ఆపైసభలోనైనా రద్దుబిల్లురావద్దా? అలాంటప్పుడు 10 సం॥ల కాలవ్యవధిగల యీ 1802 నాటి శిస్తునిర్ణయపు ల్యాండు రివిన్యూబిల్లువల్ల ఏం ప్రయోజనం? రద్దుబిల్లును 10 సం॥ల దాకా నెట్టే సంకల్పమున్నా వుండవలె, లేదా అనాలోచితంగా యీల్యాండురివిన్యూబిల్లును ప్రవేశ పెట్టనైనా పెట్టవలె. అంతేగాని యెన్ని విధాల ఆలోచించినా వీటిరెంటికీ సామన్వయము కుదరడంలేదు.

ఒకవేళ ఈ బిల్లయినా సమగ్రంగావున్నదా అంటే అదీలేదు. ముఖ్యతమమైన యినాందారీ విధానాన్ని మినహాయించడం, ప్రధానమైన సీటివసతుల రిపేరును జమీందార్ల చేతుల్లోనేవుంచడం, తాత్కాలిక పట్టాల్లోని రేట్లయినా యిదమిత్థమని తేల్చకపోవడం, యిది కేవలం అసమగ్రంగావున్నది.

ఇనాములు మినహాయించడంలో అర్థం లేదు. భూమిహక్కు రైతుదేనని నిర్ణయించినప్పుడు జమీందారీల్లోగాని, ఇనాంగ్రామాల్లో గాని భూమిహక్కు రైతుదేగదా? జమీందారీ రైతులకుమాత్రం భూ స్వామ్య పు హ క్కు సం క్ర మి స్తూ యినాం రైతులకు సంక్రమించక పోవడం దురూహ్యము. ఇరువురూ గ్రామాలుపుట్టినప్పుడు పుట్టి భూములతీర్చి సేద్యానికి తెచ్చినవారు. ఇనాందారుగాని, జమీందారుగాని తర్వాత వచ్చినవారు. అంతేగాని ఆదినుండి యీ యిరువురూలేరు. కాబట్టి ఆ రైతులుగాని, యీ రైతులుగాని భూస్వామ్యానికి హక్కుదార్లే. అలాంటప్పుడు యినాం రైతులను మాత్రం మినహాయించి, జమీన్‌రైతులకు మాత్రం ఆ యవకాశమివ్వడం నోరుగల్ల యినాందార్లపట్ల అభిమానంగాని, లేక వారికి భయపడిగాని చేసినారా అని సందేహానికి ఆస్పదమిస్తున్నది. ఇనాంగ్రామాలకు వేరే చట్టంతెస్తామని చెపుతూ ఆమాటే యీనాడు మరచిపోయినారు.

సీటివసతుల రిపేరువిషయం 1934 సవరణల కంటే మెరుగ్గాలేదు. జమీందారుకు అవకాశమివ్వడం, మళ్లీ వ్యవధియివ్వడం. అప్పుడుగూడా అతనుచేయకపోతే ప్రభుత్వం చేస్తుందిఅని బిల్లులోవుంది. ఇది పరమనిరుపయోగమైనపద్ధతి. గత 13 సం॥ అనుభవంలో గూడా నిరుపయోగమైంది, 1934 సవరణలుగాని, అద్వయిజర్ల ప్రభుత్వంచేసిన స్పెషలు యిరిగేషణచట్టంగాని నిరుపయోగమైనప్పుడు తిరుగా ఆ పాతపద్ధతికే అంటగట్టడం దౌర్భాగ్యం. ఇప్పటికే జలాధారాలు మరమత్తులులేక శిథిలాలై పోయినవి. ఈనాడైనా ప్రభుత్వం తీసుకొని రిపేర్లు, అభివృద్ధులు, నూత్ననిర్మాణాలు చేయకపోతే నిష్ప్రయోజనం.

1802 నాటి శిస్తు తేలేవరకు కాలహరణం లేకుండా యీచట్టంఅమల్లోకివచ్చిన 3 మాసాల్లోగా తాత్కాలికపట్టాలు యివ్వవలెననివున్నది. ఆపట్టాల్లో యీనాటిశిస్తులుగాని, లేక ప్రభుత్వము చెప్పబొయ్యే శిస్తులుగాని పుదహరించవలెననివుంది, ఈ తాత్కాలిక పట్టాల్లోగూడా అంటే 10 ఏండ్లపాటు పాతశిస్తులేననడం అక్రమం, ప్రభుత్వం నిర్ణయించే శిస్తులేమిటో యీ నా డు చెప్పకపోవడం భయహేతువౌతుంది. "పాతశిస్తులుగాని" అ న డ మై నా తీసివేయక తప్పదు.

స్థూలంగా పై ప్రధాన విషయాలనుగూర్చి చెప్పాము. జాయింటు సమావేశంవారి తీర్మానాలను, వారిసూచనలను ప్రభుత్వమువారును, శాసనసభ్యులును గమనించి త ప్ప క అట్లు చేయుదురుగాకయని కోరుచున్నాము.

సమీక్ష

ఎస్టేట్సుల్యాండాక్టు

రచయిత: వి. వేదాంతాచారిగారు,
అడ్వకేటు.

వి. వేదాంతాచారిగారు మద్రాసు ఎస్టేటులాండాక్టు మీద యిప్పటివరకు సవరణలతోకలిపి వ్రాసిన వ్యాఖ్యానం ప్రథమ సంపుటము చదివాను. మదరాసు రాష్ట్రములోను, యితరచోట్లనుండిగూడ ప్రశంసల పొందిన మద్రాసు లాయర్ల ఉపోద్ఘాతముతో యిది విడుదలగుట అమితానందము. ఈవిషయములో వేదాంతాచారిగారు అనేకతీర్పులను సమీకరించి వివరముగా యిందులో చేర్చుటయందు యెక్కువ శ్రమపడినారు. ప్రతిసెక్షనుక్రింద దానికి సంబంధించిన తీర్పుల వివరం విశదంగా వ్రాశారు. చిక్కుగావుంటు అనేక చోట్ల తన అభిప్రాయముల వెలిబుచ్చారు. దీనిమీద వ్యాఖ్యానాలలో రామదాసు పంతులుగారితర్వాత వీరినే చెప్పవలె. ఈతాలూకాలోని ఒక పెద్దసంస్థానానికి లీగల్ అడ్వయిజరుగావుంటూ, అనుదినం కేసుల్లో యెక్కువ అనుభవం సంపాదించినందున 3, 6 8 సెక్షన్లక్రింది వీరి వివరణ అసామాన్యము. భాష బహుసులభమైనది. వకీళ్ళేగాక వ్యవహారానుభవంలేని మెవరైనను తేలిగ్గాగ్రహించుకోగలరు. ఇప్పటివరకు యింతమంచి పుస్తకంలేనందున నేటిక్లిష్టసమయంలో ఇంత పూర్తివిమర్శతో వేదాంతాచారిగారు యీ పుస్తకాన్ని ప్రచురించుటవల్ల వకీళ్లు వ్యవహారికులకు యెంతో సాయముచేసిన వారగుచున్నారు. ఈ పుస్తకం వారికి యెక్కువ ఉపయోగకారిగా వుండగలదని, వారు వేదాంతాచారిగారి కృషిని ప్రశంసించగలరని నమ్ముచున్నాను.

త్వరలోనే రెండోసంపుటాన్నిగూడ ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.

—ఆర్. వెంకటసుబ్బారావు
అడ్వకేటు - మద్రాసు.

మధ్యవర్తికి దినానికి రు 833 లు లాభం

రైతు అమాంతం కూలిపోయాడు

మద్రాసు ప్రభుత్వ ధాన్యంధర నిర్ణయ ఫలితం

30-12-46 తేది గల ప్రభుత్వ ప్రకటన వల్ల ధరను నిర్ణయిస్తూ స్పెషల్ క్వాలిటీ అంటే మొలగొలుకులు అసామీ వట్టుడం మణుగు 1-కి రు 8-0-0 లు అనగాపుట్టి 1-కి 138-12-10 లు నిర్ణయించింది ఇది కేవలం అక్రమం! అన్యాయం!

నేడు యేర్పడు చుండే ప్రజారాజ్యం దేశంలో నూటికి 80 మందిగా వుండే రైతులమీదే ఆధారపడి యున్నది. వారి కృషి ఫలితాలకే విలువనీయకుండుటవలన పరోక్షంగా దేశాన్నే బలహీనపరచడమౌతుంది.

ధాన్యం పుట్టి త్రికిగాను రైతు నేడు విపరీతంగా డబ్బు వెచ్చించవలసివస్తున్నది. యుద్ధానికి పూర్వం పుట్టి సుమారు రు 65 లు వున్నప్పుడు మనిషి దినానికి కూలి సుమారు 4 అణాలున్నా, బత్తెము సుమారు 3 అణాలు వుండింది. నేడు అది రు 1-8-0 నుండి రు 2-0-0 ల వరకు పెరిగిపోయింది. అప్పటికీ ఆ కూలీలు దొరికేది దుర్లభముగాయున్నది. సేద్యపు సామానులు దొరకడంలేదు. అందేత బ్లాక్‌మార్కెట్టులో యిదివరకటి క్రయాంకన్న యిప్పుడు సుమారు 5 రేట్లు పెంచి వాటిని కొనవలసివచ్చింది. బండికి పనికివచ్చే మంచి యెద్దు యిదివరకు 150 రూ. క్రయముండి నేడు వెయ్యిరూపాయలకు తక్కువలో దొరకనేదొరకదు. 150రూ.కు వస్తుండిన బండి క్రయం 500 రూపాయలయింది. 40 రూ. దుక్కి టెద్దు 250 రూ. అయింది.

ఇవిగాక రైతులకు గుడ్డలు దొరకనేదొరకవు చేనేత గుడ్డలే గతి. వాటికి 6 రేట్లు ధర పెరిగిపోయింది. 3 రూ. చీర 17 రూ. అయింది.

ఆహార వస్తువులు చింతపండు, మిరపకాయలు వగైరాలు చిల్లర వస్తువుల ధరలన్నీగూడ యేదీ 6 రేట్లకు తక్కువగా పెరగలేదు.

కాని ధాన్యం ధర యుద్ధం పూర్వపు ధరకన్న కేవలం సుమారు రెండింతలు మాత్రమే హెచ్చియున్నది. అందేత తన సంసారాన్ని యేవిధంగానూ రైతు పోషించలేడు

రెండోది వర్షాలు సకాలంలో లేక, ఆలస్యంగా కురిసినందున, పైరులు ఆలస్యంగా పెట్టుటవల్లను, వర్షాలు యెక్కువగా కురిసి వెల్లువలు పారినందున పైరు కుళ్ళి కరిగిపోయినందునను, పైగా సెన్న 27 తేది అకాలవర్షంవల్ల కోతబడియున్న యెంతో పైరు నీళ్ళలో మునిగిపోయినందునను పంట సగం గూడా ఫలించలేదు. ఈ కోసి ఓదులు వేసియున్న పైరుమీద సూళూరుపేట ప్రాంతంలో విపరీతవర్షం కురిసినందున పంట పూర్తిగా పోయిందన్నమాటే. గూడూరు పరిసరాల్లో ఎకరాకు మూడెరు గింజలు రాలేదంటే నమ్మండి. మొత్తం మీద పంటలు పెద్ద దెబ్బ తగిలింది. రైతు పిలుపున నీరైపోయి కూర్చున్నాడు

అదట్లుండి గత సంవత్సరంగూడ పేదరైతే దెబ్బతిన్నాడు. అనుగుణాలు తక్కువతాలుట్టే ముందారే తనకున్న యేకొద్ది మిగులు ధాన్యాన్నో అమ్ముకున్నారు. భాగ్యవంతులుగా, వ్యాపారమార్గమున నడచే పెద్దరైతులంతా యెంతవరకు ధాన్యాన్ని నిల్వచేసికుంటే అంతలాభపడ్డారు. సామాన్యమైనరైతు బోనసును అనుభవించనేలేదు అథవా యెవరన్నా కొద్దిగా నిల్వకొనజూచినా లెవ్వీతవణావారిని బారిరయపడి వారివద్ద అధికార్లేశారు. ధనవంతులు లెవ్వీ తిషణవారిని సంతృప్తిపరచి, కొందరు గడుసువారు బెదిరించి తమ ధాన్యాన్ని సంవత్సరం ఆఖరువరకు నిలుపుకొని డబల్ బోనసును అనుభవించారు. కాని పేద, సామాన్యరైతు నష్టపడుతూనే వస్తున్నారు. అంటే కేవలం భూమిమీద ఆధారపడియుండే రైతు దెబ్బతిన్నాడు-తింటున్నాడు.

మూడోది వ్యాపారికి అంటే ధాన్యంకొని అమ్ముకునే వానికి అరవరాని లాభాన్ని చూపించింది ప్రభుత్వం. లెక్కచెపుతాను చూడండి:

సర్కారురేటు ధాన్యం మణుగు 1 కి రు 8-0-0లు. అంటే పుట్టి మొలగొలుకులు రు 138-12-10 లు ఈధాన్యాన్ని వ్యాపారి రైతువద్దపట్టి బియ్యంచేయుటందు నందుకు వాస్తవంగా తనకయ్యే ఖర్చులు చూపిండి.

మిల్లుకుచేర్చుటకు పుట్టికి బండిబాడుగ	2- 0-0
దలాలి కొలగారంతోకలిసి	1- 0-0
పైమసికి	0- 4-0
దంపకంకూలి	5-11-0
మిల్లువద్ద పైమసికి	0- 4-0
చిల్లరఖర్చులు + పట్టుదల + కూలి	0- 8-8
కాటాబాడుగ	0- 1-8
గోతాలు (8 కి)	5-10-0
నేల్పటాకు	1- 8-0
	18-15-3

అంటే పుట్టివడ్లను బియ్యంగా మార్చేటప్పటికి తనకు

వడ్లఖరీదు	138-12-10
బియ్యంగా మార్చుటకు	18-15- 3
కల్ల	158-12 -1

అవుతుంది. ప్రభుత్వం యీవ్యాపారి మణుగు 1-కి రు 9-15-3 లకు అమ్ముకోవచ్చన్నది.

పుట్టివడ్లను బియ్యంగా మార్చినపుడు (812 సేర్లు) 8½ బస్తాలవుతుంది. (బస్తాకు 2 మణుగులు) 8½ బస్తాల క్రయం రు 166-0-3 లు అవుతుంది. ఇదిగాక పుట్టివడ్లకు వచ్చేతవుడు - నూకలకలిపి 2-0-0 లకు, పొట్టును 2-4-0 లకు మొత్తం రు 4-4-0 లకు అమ్ముకుంటారు. అప్పటికి మొత్తం రు 170-4-3 లకు అమ్ముతారు. కొన్నది 153-12-1. కాబట్టి పుట్టికి లాభం 16—8—2.

ఈ ప్రకారం యీ వ్యాపారి దినానికి 30 పుట్లు ధాన్యం మారుస్తాడు. అంటే దినానికి రు 500 లు లాభం! చాలమంది రేత్రింబవళ్లు బియ్యం మిల్లులో తయారుచేయిస్తారు. అప్పుడు సరాసరి దినానికి 50 పుట్లధాన్యం కేవలంమార్కంలో సుమారు రు 833 లు లాభం సంపాదించుకుంటున్నారు. యుద్ధానికిపూర్వం యితనికి పుట్టి 1-కి 1-0-0 మిగిలేది కష్టమయ్యేది. అంటే దినానికి సుమారు 50 లు. నేడు 833 లు దొరికిపోతున్నవి ప్రభుత్వరాశీర్వాదమా అంటూ.

ఇదేనా రైతుకూలీ? ప్రజారాజ్యంపాలన!

* * *

మళ్ళీ ఇందులో ఒక మెలతపోటు. మిల్లులన్నీ (ధాన్యంకొనుగోలుదార్లు) ఒకటిగా కలిసియున్నవి. ఆ ప్రభుత్వం నిర్ణయించినధరకు మించి దరీ యెవ్వరు ఎక్కువబెట్టి కొనకూడ దనుకున్నారు. అంతే ప్రభుత్వమిచ్చిన లాభాన్ని వారు ప్రజాప్రభుత్వ-పేరు చెప్పుకొని త్రేపుకుంటూ అనుభవించాలిసిందేనని.

రైతుకు ఏమిగతిపట్టింది!

ఇంత హానిచేయాల్సిననేమంటే: వ్యాపారికి పుట్టికి రూ. 3 లకు పైన లాభము చూపకూడదు.

సంవత్సరము పొడుగున ఒకేధర వుండవలె.

పుట్టిధర: యితర వస్తువులు యెన్నిరెట్లు పెరిగినవో ఆ దామాషాన పెంచవలెను.

—మాచిరి పార్థసారథి

వేరుశనగమీద కంట్రోలు ఎత్తివేయవలెను

ఆంధ్రరాష్ట్ర వేరుశనగ ఉత్పత్తిదారుల మహాసభ వివరాలు

ఆంధ్రరాష్ట్ర వేరుశెనగ ఉత్పత్తిదారుల మహాసభ 28 తేది బండిఆత్మకూరులో గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను అతివైభవముగా జరిగింది. ఉదయం 10 వేల రైతాంగం సభకోహాజరైరి

ఉదయం 10 గం॥ విషయనిర్ణయసభ శ్రీ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరిగినది. వివిధ జిల్లాల నుండి 300 మంది సభలో పాల్గొన్నారు. చర్చలు దీర్ఘంగా జరిగినపిమ్మట రైతుకోర్కెలు వివరిస్తూ తీర్మానములు చేసినారు.

అలంకరింపబడిన రథములో నాయకులను వీధిరనుండి సభాస్థలమునకు తీసుకొనివెళ్ళిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ గోపవరం రామరెడ్డిగారు నాయకులను, ప్రతినిధులను ఆహ్వానిస్తూ ఈ క్రిందివిధముగా చెప్పిరి.

రంగాగారికి జోహారులు. సభనలంకరించిన లక్ష్మీనారాయణ, గొట్టిపాటి వెంకటసుబ్బయ్య మున్నగువారికి కృతజ్ఞతతెలిపాను.

శ్రమపడే రైతుకృషి ఫలితాన్ని కంట్రోలుచేయడం కోపపీయము. స్వరాజ్యపోరాటములో పొరబడబొయ్యేముందు రైతులను నిరుత్సాహ పరుస్తున్నారు. ఆవసరవస్తువుల ధరలు పెరుగుటవల్ల, ధాన్యంధర తగ్గుటవల్ల రైతు చితికిపోయాడు.

అసలుసంగతి: వేరుశనగ ముఖ్యముగ రాయలసీమలోనే పండుతుంది. రాయలసీమ ఎప్పుడూ కఱవు ప్రదేశము. ఈ పరిస్థితుల్లో రైతు పండుకొనిపనధర పెట్టమని రైతులు ఎప్పటినుంచో అడుగుతుంటే - కంట్రోలుచేయడానికే పూనుకున్నదీప్రభుత్వం.

ఈ కంట్రోలువల్ల లాభమంతా వ్యాపారులకే చెందుతున్నది. పుట్టికి దాదాపు రు 10 లు లాభం మధ్యవర్తికి పోతుంది. యిలాంటి కంట్రోల్లవల్ల రైతులకు రక్షణలేదు.

ఎవరైనాసరే, యే ప్రభుత్వమైనా సరే, రైతులకు నష్టమైన ధోరణికో ప్రవర్తిస్తూయున్నప్పుడు యెదురుతిరిగి సత్యాగ్రహంకో ఆందోళనచేయుటకు అవసరమైతే సత్యాగ్రహముచేయుటకు రైతాంగానికి సంపూర్ణమైన హక్కుంది. ఈ హక్కును భంగపరచను ప్రపంచంలో యేప్రభుత్వానికి శక్తిలేదని సవాలుచేస్తున్నాను

రైతులు యీ కంట్రోలును రూపుమాపాలి. తీర్మానాలను ఒక వినతిపత్రాన్ని ప్రభుత్వం దగ్గరకు పంపాలని చెప్పారు.

కందుల ఓబుల్ రెడ్డిగారు జాతీయ పతాక నెగురవేస్తూ దాని మహిమను వర్ణించారు.

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసధ్యక్షులు గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారు సభను ప్రారంభిస్తూ మన ప్రభుత్వం రైతుపంటల ధరల నిర్ణయించేటప్పుడు రైతు ప్రతినిధులతో సంప్రదించక అక్రమమైన ధరల నిర్ణయించారు. రైతుల కష్టసుఖాలను గమనించి న్యాయమైన ధరలు నిర్ణయించాలి. లేదా కంట్రోలునైనా తీసెయ్యాలి. దీనికి మనం ఆందోళన చెయ్యాలి. రాయబారం పోవాలి అన్నారు.

తర్వాత గోగినేని లక్ష్మీనారాయణగారు సభాధ్యక్షతవహించి, దేశంలో యేబాధ, యేకష్టం, యేనష్టం, యేశాసనం వచ్చినా రైతులకేనా?

ఈ కంట్రోలు ఫలితాలేమిటివో తెలియని ప్రభుత్వాలు మనకు దాపురించినవి. ధాన్యంధరలకంట్రోలు ఫలితంగా మిల్లువారు లాభపడ్డారు. జనపనారతాలు, పొగాకులను కంట్రోలుజేశారు. దీనివల్ల రైతులు బహుబాధపడ్డారు. ఆందోళనచేసేటప్పటికి కంట్రోలు తెత్తేశారు. పట్టణవాసులకు తప్ప పల్లెటూరి విషయాలు యీ మంత్రులకు తెలిసినట్లులేదు. వచ్చిచెప్పేటప్పటికి ఒప్పుకుంటున్నారు.

వేరుశనగ కంట్రోలువల్ల అనుభవంపై చెప్పలేనంత నష్టం చేసినట్లు—మధ్యవర్తికే లాభంకూరుస్తున్నారు. ఈమాదిరి రైతులనోరుకొట్టి దళారుల పోషించే దౌర్భాగ్యస్థితి యీమంత్రులు యెందుకుపట్టింరో అర్థం కావడంలేదు.

రాయలసీమరైతుల్లో కలిగిన యీ ఆగ్రహావేశమైన రైతవ్యాన్ని చూస్తుంటే ఒళ్లు పులకరించిపోతున్నది. మీలో యింతశక్తి వుండేటప్పుడు కంట్రోల్లు యెదిరించలేరని తెలిపారు.

తర్వాత చేగిరెడ్డి బాలిరెడ్డి, ఈమల బలరామరెడ్డిగార లుపన్యసించారు. నాయకులంపిన సందేశాలు చదివినతరువాత: వేరుశనగకు - నూనెకు ధరలు నిర్ణయించడంలో రైతుసంక్షేమం వ్యాపారి లాభ పెట్టిన మంత్రులధోరణిని ఖండించారు.

వేరుశనగ కంట్రోలును పూర్తిగా రద్దుచేయాలన్నారు.

మా. వి.

ఆంధ్రదేశమంతా స్వాతంత్ర్యదీక్ష ప్రశాంతంగా బూనారు

జనవరి 26 మన చరిత్రలో బంగారుపుట. ఆనాడు ఆదొకపర్వదినం. ఆ దినం స్వాతంత్ర్యదీక్ష పూనని భారతీయులులేరు. ఎక్కడ ఏపనిలోవుండినా సా॥ 4 కు త్రివర్ణపతాకాని క్రిందకువెళ్ళి ప్రశాంతమైన చిత్తంతో ఉద్రేకపూర్వమైన హృదయంతో భారతదేశ సౌభాగ్యంకొరకు దేశదాస్యశృంఖలాలను తెగత్రెంచేందుకు ప్రతివ్యక్తి కంకణంకట్టుకున్నారు.

కొన్నిపల్లెల వార్తలుమాత్రం మచ్చుకు క్రింద యిస్తున్నాము.

పామూరు

ఉదయగిరితాలూకా పామూరులో స్వాతంత్ర్యదినోత్సవం పి. సోమయాజులుగారధ్యక్షతన జరిగింది. చిమట శంకరయ్య, పి. శంకరనారాయణ, చిమల రామారావు మున్నగుప్రముఖులు పతాకవందనంలో పాల్గొన్నారు. కాని పోలీసాయనెందుకో వారిపేర్లన్నీ వ్రాసకపోయాడు.

కనిగిరి

స్వాతంత్ర్యదినోత్సవం మహావైభవంగా జరిగింది. మౌలానాసాహెబ్‌గారు త్రివర్ణపతాకాన్ని పార్కులో ప్రతిష్ఠించారు. రాట్నపోటీ జరిగింది. మిడిలిస్కూలు ప్రధానోపాధ్యాయులుగారు పతాకోన్నత్యాన్నిగూర్చి ముచ్చటించిరి.

* * *

త్రివర్ణపతాకానికి యెదురుగ నిలబడి బహిరంగ స్థలంలో స్వాతంత్ర్యసంకల్పంచి శపథంపూనుట యీపట్టణంలో యిదే ప్రథమం. పోరాటంకొరకు ప్రాణాలాడే రాయీ లెవరూ యీజెండాపైకు రాలేదు గాని విష్కర్మ సహృదయులంతా ఒకసారి జాతీయ పతాకక్రింద ప్రతినబూనారు. వెన్నెలకంటి రాఘవయ్యవద్దకు లేచిపరుగెత్తేవారు యీజెండాపైపుకు కదలలేకపోయినందుకు చింత.

కావలి

కేతిరెడ్డి వెంకారెడ్డిగారి అధ్యక్షతన కాంగ్రెసువారులుచేరి స్వాతంత్ర్య ప్రమాణం ప్రశాంతంగా తీసికున్నారు.

అనంతవరము

విద్యార్థికాంగ్రెసు యాజమాన్యాన సాయంత్రము 4 గంటలకు జాతీయ పతాకాలతో గ్రామ యువజన విద్యార్థి కూలిరైతు కాంగ్రెసువారులందరు బ్రహ్మాండమైన పూరేగింపుజరిపి జండా ప్రతిష్ఠచేసి తుప్పా బైరాగిశాస్త్రిగారి అధ్యక్షతన స్వాతంత్ర ప్రతిజ్ఞను స్వీకరించిరి.

నెల్లూరు

పట్టణ విద్యార్థికాంగ్రెసు యాజమాన్యాన త్రివర్ణపతాకప్రతిష్ఠాపన జరిగింది. వేలమంది విద్యార్థులు, పౌరులు స్వాతంత్ర్యప్రతిజ్ఞ తీసుకున్నారు.

సార్తుమోహూరు

గ్రజానంపు యాజమాన్యాన భారతస్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. కాని పతాకవందనోత్సవం తరుపరి సభ జరుగకుండా కొండా లచ్చిరెడ్డి ప్రభృతులు అల్లరిచేసి భంగంకలిగించారు. కొట్లాటకు చేతులు కలుపుకోవవసరం లేకుండా పతాకవందనంతో పౌరులు చాలించుకున్నారు.

రాఘవయ్యగారు - జమీందారుభిక్ష

"ఆరిణా పంతులమెప్పుపై, హరదలుపై, ఆ టీపార్టీ షోకుపై సాదా అద్దరుపై యీగో గడికపై, సాంబారుపై నూర్న మర్యాదంతెందు కరంబుక్రిందనుట, మీదై నా కరంబుంట మేల్గాదే రాజ్యము గీజ్యముణా సతతమే, కాయం బనాపాయమే."

అని వెంకటగిరిరాజాగారు మనస్సులో వితర్కించి, రాఘవయ్యకోర్కెలు మన్నించి, జమీందారీ శాసనం వారిచేతులోవున్నప్పుడు యిక యివ్వకతప్పదుకుండా అని ఆలోచించి, ఏ నాటికైనా ఉపకరించదా అనితలంచి, రు 2500 ధనాన్ని భాపవిధిలో తెప్పించి, రాఘవయ్యకు మానసికంగా అర్పించి, జమీనా రైతులకు దయాన్నికల్పించి, రోదసీకుహరంబున సూదిమోపనా సందులేకుండునట్లు అవయశాన్ని కల్పించి. నమస్కరించి నటువంటి వాడాయెను (అభివృద్ధి సంఘపు గిన్నెబిక్షధ్యాయం)

జమీందారీరద్దు బిల్లు, సవరణలు.

2-వ పేజీ కొరవ.

137 సె:– పెండింగుదావాలు అని జమీందారు రైతుమీదవేసిన శిస్తుకు సంబంధించినవైతే అవన్నీ తోసివేయవలెను అనగా 1356 ఫసలీకిముందు బకాయిలన్నీ తోసివేయవలెను.

— ఇతర విషయాలు —

రైతు రక్షణచట్టము. ఫారెస్టు సేకరణచట్టముల ద్వారా విరిచి పెట్టబడియుండే కేసులన్నీ తోసివేయవలెను.

లంకలలో రైతాధీనపు భూములు నదీపాలమైపోయినపుడు ఆచుట్టుప్రక్కల తిరుగా తేలిన లంకభూముల నుండి నదీపాతవారికి అంతభూమినిమాత్రం ఆరైతుకే పట్టాకివ్వ తక్కినది యితరత్రా నదుల్లో నుంచి తేలిన లంకభూములు గ్రామసముదాయము క్రింద వుండవలెను.

ప్రఖ్యాత సినీమానటకుడు - సినిమా ప్రేక్షకుల ఉల్లాసపరిచిన గాయకుడు - సైగల్ - మొన్న 18 తేది. మరణించారు. • • •

ముఖ్యమగు హరిజన కేంద్రములలో హరిజనులకు బట్టలు, నూలులైసెన్సులివ్వాలని మద్రాసు ప్రభుత్వంవారు పుత్తరువులిచ్చారట.

• • •

కావులసర్మాణం పూర్తిగరువు మార్చిఆఖరువరకు వుండింది. దాన్నిపుడు జూన్ ఆఖరువరకు పొడిగించారు. గత సెప్టెంబరు ఆఖరులోపుగ తృప్తికరమైన పనిజరిగిన కావుంకేవట యీగడువు పొడిగింపు.

సవరణ :

యీసంచిక 8 పేజీలో ధాన్యంధర పెంచవలెను అనే శీర్షిక క్రింద ప్రభుత్వం ధాన్యధర నిర్ణయించింది. రు 9 లకు బదులు రు 8 లని చదువుకోవలెను.

—జ. రై. సం.

వెలువడబోతున్నది:

రాయలసీమాధ్యక్షునితికి ఒక వారపత్రికారత్నం "ఇంద్రావతి"అను పేరుతో వెలువడబోతున్నదని పత్తికొండనుండి వార్త.

నెల్లూరు ముచ్చట్లు

ఏట్లో వాపు

28 తేది ఉదయం యేట్లో స్నానంచేస్తూ చిట్టమూరు కృష్ణయ్య అనే 18 సం. వయస్సు స్కూల్ ఫైనల్ కుఱ్ఱవాడు చనిపోయాడు.

శనగలు - చక్కెర అంతర్ధానం.

నెల్లూరుజిల్లా హోల్‌సేల్‌స్టోర్సులో శనగలు-చక్కెర బస్తాలు కనుపించలేదని గతవర్యాయం తెలిపాము. ఈ వారం పోరుగున నెల్లూరు పోలీసులు వలుదోట్ల సోదాచేయగా శనగలు: నెల్లూరులో పేర్ల పేరయ్య వద్ద 10, బియ్యం కృష్ణయ్యవద్ద 7, చిన్ని తిమ్మయ్య వద్ద 7, నెల్లూరు చెంచయ్య వద్ద 6, హోటలు అసోసియేషనులో 30, కోమల విలాస్‌లో 10, పేర్ల వెంకటసుబ్బయ్య వద్ద 10, మొత్తం 80 బస్తాలు దొరికినవి.

చక్కెర: కోమలవిలాస్‌లో 2, మీనాక్షిమ్మాళ్ యింట్లో 1, రాజ కోరా యింట్లో 6, పుచ్చకాయల రాఘవమ్మ యింట్లో 6, పాముల చంచయ్య హోటల్లో 1, మొత్తం 16 బస్తాలు దొరికినవి. ఇక యెన్ని బస్తాలు దావుల్లో పానకమైపోయినవో.

వర్తకరాజాపేటలో పోస్టు

రేపటినుండీ వర్తకరాజాపేటలో బ్రాంచి పోస్టాఫీసు పెడతారట. అబ్బ! మూగోడు అమ్మా అంటాడు.

రాహురు రోడ్డు

దీని మొఖం యెప్పుడు కతగతారో. అంతపొగతరు యెప్పుడుకొడతారోగాని యిప్పుడుమాత్రం చూడలేము-సహించలేము. బహుదారాకారంగావున్నది.

మైపాడు బస్

మైపాడు బస్ ఇందుకూరుపేటలో ప్రతి ట్రిప్పుకు ఒకగంట సేపుండు ఆగుతుంది మందలించలేరా యస్. ఐ?

హరిజనబాలికా హాస్టలు — నెల్లూరు

ఆళ్లా రి వాసుదేవయ్యగారు 100-0-0, చిల్లా పిచ్చయ్యగారు 50-0-0, సి. ఆర్. కన్నయ్య చెట్టిగారు 10-0-0 సి. సుబ్బయ్య చెట్టిగారు 20-0-0 లు పై హాస్టలుకు విరాళమిచ్చారట.

పవర్ యూనియన్

వర్కర్లకు నెలజీతం రు 15 లని, స్కిల్డు వర్కర్లకు రు 30 లకు పైనలేదని, దినానికి 10 గంటలు పనిచేయించుకుంటారని, నెలకు రోజైనా సెలవులేదని, చెప్పుకోబోతే భయపెడతావున్నారని, యేవో బాధలకష్టాలు తెలుపుతున్నారు. కాలం మారిపోయింది. మీకష్టాలు త్వరలోనే యీడేరతయిలే నాయనలారా!

భగవద్గీతా భక్తసంఘం

రిటైర్డు సబ్‌జడ్జి మరలి తులసీరామనాయుడుగారిచే స్థాపించబడిన శ్రీ భగవద్గీతా భక్తసంఘంవారి యాజమాన్యాన 28 తేది సాం పురమందిరాన శ్రీ రామ పట్టాభిషేకమహోత్సవం, శిష్టుల కోట్ల వెంకయ్యగారి అధ్యక్షమున వైభవోపేతంగా జరిగింది.

జమీన్‌రైతు : సంవత్సరం చందా రు. 5—0—0. 6 నెలలకు రు. 2—12—0.



మహాత్రిఫలాదితైలము

రక్తపోటు — నిద్రాభంగము — శిరోభ్రమ మనోదౌర్బల్యములకు.

కల్పాశ్రమము :: నెల్లూరు

విటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరము, బుతుశూలం, బుతుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2—8—0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

9500 కేసులు నయమయినవి.

టాన్సినాల్ TONSINOL	నాష్ట్రినాల్ NOSTRINOL
గొంతుకండలకు కత్తికోతలేని మందు.	ముక్కుకండలకు, తలనొప్పికి వాసనతెలియకుండుట, వీటికి ఆపరేషన్ లేని మందు.
40 రోజులకు రు 9 లు. 20 రోజులకు రు 5 లు.	పెద్దబుడ్డి రు 4-8-0, చిన్నబుడ్డి రు 2-8-0.

వీ. పి. చార్జి రు 0—14—0 లు. అన్ని మందులషాపుల్లో దొరకును.

కష్టతరమైన కేసులలో మా టాన్సిల్సు స్పెషలిస్టు డాక్టర్ డి. అప్పారావు L.I.M. గారి సలహాపొందండి.

టాన్సినాల్ లేబరేటరి, 53 గోవిందప్పనాయకన్‌వీధి - మద్రాసు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,


11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి : 7, సారంగపాణికోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి : 15, పుగళియనిల్లెవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందులషాపులలోను దొరకును.


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన సౌసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలపై చల్లుకొనినచో మట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

— పల్లెటూళ్లు —

వర్తకం

ప్రస్తుతం వర్తకులు చిల్లరవస్తువుల మీద లెక్కకు మించిన లాభాలు కొట్టుతున్నారు. కొనవలసి వస్తున్నది. కారణము వస్తువులు దొరకక వర్తకులుకూడా బ్లాకుమార్కెట్టుకు తెస్తున్నామని చెబుతున్నారు. అప్పుడు యేంచేస్తాం: కళ్లుమూసుకొని దేవుడా అంటూ ఒప్పుకోవాల్సిందే. కనుక గ్రామకమిటీలు తమ అధికారాన్ని ఉపయోగించి సరకు బట్వాడా చేయించిన ప్రజలకు మేలు. కాని అనవసరంగా ప్రతిదానికి వర్తకులమీదికి దండయాత్ర వెడలడం ఆవస్తువుకూడ దొరక్కుండా చేయడమేకాదా?

—కారంచెట్టి.

నారసింహనాయుడికండ్రిగ: కిరసనాయిలు యేలెక్కన అమ్ముతున్నారో ఎవరుచూచారు? —ఫకీర్

కృష్ణాపట్నం: ఉప్పు అక్రమాలకు ఖుల్‌స్టాప్ పెట్టండి. —తెరచాప

వెంకోమ: పార్టీద్వేషంలో పత్రికలవాళ్లకు అంశాలు వ్రాసి ప్రకటింపజేయడం ప్రజలకే అపకారం చేసినట్లు. ఏదన్నావుంటే యెదురుగుండా అడగడం మంచిపద్ధతికాదా? —విలేఖకమిటీ.

• • •

పంచాయతీస్థలాల లీజుకొట్టుకొని రమ్మంటే పెళ్ళాం పిలకాయలనొదిలేసి. అది మార్చుకొని డిసెంబరు ఆఖరాశేదిన పోయారు. ఇప్పటికింతులేదు. —ప్రెసిడెంటు.

గూడలి: బ్రహ్మోత్సవం బాగాజరిగిందా? —దామరము.

కావలి: ఈకాలంలోగూడా మిల్లుగుడ్డకు పోటీ గుడ్డ నేయరాదా మా జయరామారావు? అయ్యో! అలా అనుకోకండి. —కార్డు.

• • •

1947 లో దేశం తారుమారయిపోతుంది. కావున ఆసమయంలో ప్రజాపక్షం పోరాడేందుకు సంసిద్ధంగా వుండమని అశోకమెహతా విద్యార్థికాంగ్రెసుకు సందేశమంపారు. —మోహనరావు

పొదలకూరు: నూటపదహేను రూపాయిల టోపీకో నమర్పయామి!!! —కాంగ్రెస్

కందుకూరు: దిక్కులేనివారికి కాంగ్రెసే దిక్కనుకుంటే కొరివిదయ్యాలయి కాల్చుక తింటున్నయండి. పెరుమాళ్ళనాయుడు అనే శిఖండిని అడ్డం పెట్టుకొని యీ కాటికాపరి మమ్మల పీల్చుకతింటున్నాడు. రాఘవయ్యదగ్గరకుపోతే మీరు భూమికి బరువంటాడు. ఏదీగతిమాకు? —దీనుడు.

ఇరువులపాడు: ఒకటోతేది రంగా జన్మదినోత్సవం వైభవంగా జరిపారు. పుమలూరి రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతన పెద్దసభజరిగి పేర్నె సుబ్బారావుగారు రంగాగారి జీవితాన్నిగూర్చి చెప్పారు. —జ్యోతి.

పెరిదేపి: యువజన బాలకాంగ్రెసు ఆధ్వర్యాన 8 తేది సభజరిగి బుర్రకథ చెప్పబడింది. ఎన్నికగూడ జరిగి రామయ్య, కుమారస్వామిగారు అధ్యక్షకార్యదర్శులయ్యారు. —రామయ్య

వేములపాడు: కనుమమీద ఒన్ టికెట్‌పుస్తకాలు దొంగసంచారంచేస్తుంటే పట్టరా? —ప్రయాణికుడు

పొట్లపాడు: రామయోగి తిరునాల బహుజోరుగా జరిగింది. ఈసారి కురిచేటి H.C కొనకొండ రాకిణాన్ని కప్పెట్టాము. —సిరిగ్రిం.

కురిచేడు: కొత్తగా దర్శికి డిప్యూటీతహసీల్దారుగా వచ్చిన భాషామొహదీన్ గారవార్డం ఒక T ఇచ్చారు. —కవ్వు.

వరికి: తాలూకాలో నెలనుండి రేషన్‌దాన్యం సప్లయిలేదింది. కర్రలేవండి. —ఓ. వి.

మూలజ్లపల్లె: 14 తేది వెంట్యాల వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను పెద్దసభజరిగి గ్రామ కాంగ్రెసు, కిసాన్‌కాంగ్రెసు సంఘాలేర్పడ్డవి. మోటుపల్లెయ్య, అల్లయ్యగార్లు అధ్యక్షులు, నాగభూషణం, సుబ్బయ్యగార్లు కార్యదర్శులయ్యారు. —ఓ. వి.

చిత్రజగత్

సినిమా షాట్స్

వాహినివారి వేమన: గండికోటలకు ఆహ్వానమై ఎంక్వైరీ రైలు స్టేషన్‌మెట్లుఎక్కి నెల్లూరు రెడ్డియుపక్లా గా దరదరా నడుస్తుంది.

శారదావారి పల్నాటియుద్ధం: సారధి మరణం చినా ఆస్థానంలో మరొక సారధిచేరి "వరండి ముందుకుపదండితోడుకో"అంటూ యుద్దాన్ని జరిపిస్తున్నారు యింక రెండునెలల్లో విజయం పొందవచ్చు.

వెంకట్రామాపిక్చర్స్‌వారిబ్రహ్మరథం: వెంకటగిరి విశ్వనాథస్వామివారి రథంకన్నా వేగంగానేనడుస్తుందని చెప్పవచ్చు.

గొల్లభామ: త్వరలో విడుదలంటున్నారు యీభామ ఒకరాజు. ముగ్గురు డైరక్టర్లచేతుల్లో నలిగి 5 ఏండ్లు ఆగింది. ఇక నిలవదు.

దయాళ్ ప్రొడక్షన్సువారు "శివగంగ"లో మన్నారట. ప్రొడ్యూసర్ తోడుగాయిదితే త్వరలో హాస్టు చేరవచ్చు.

మద్రాసులో ఏ ఎక్స్‌హిబిషనైనా సీపుఎక్కువ బుక్ అయినావని అడిగితే న్యూస్టిక్‌వారి ధర్మాంగదలోనిది అంటున్నారు. అందువల్ల మాటీసు ప్రారంభమైందనే అనుకోవాలి.

స్వతంత్రపిలిమ్సువారు "ద్రోహి"ని మాట్‌చేస్తారట. తప్పక చెయ్యవలసిందే.

బలరామయ్యగారు పైకి "సాయిదాదా" అట. లోగుట్టు "కాంతాజే"నట. నిజం నిర్మాతమీద తెలియకపోదు.

భరణీవారిది "రత్నమాల"ట.

వెరైటీ పిక్చర్స్‌వారు "మాయారంభ"లో నిమగ్నులై వున్నారు.

మహాతీపిక్చర్స్‌వారు "లక్ష్మమ్మ"ను ఎత్తుతారట అంటే కలెక్షంతారు - సినిమా.

ఆదేదోఫిలిమ్సువారు "నౌకర్"నుతీసిహారేస్తారట. అంత సులభమనుకొన్నారేమో యీకాలంలో!

ఇదేదోఫిలిమ్సువారు "లావూతీ"ని మనకు దర్శనమిప్పిస్తారట. వారు చాలాదూరంలో వున్నారే

ఏదేదో ఫిలిమ్సువారు ఎప్పుడో ఎల్లనో కాంచనమాలతో ఎదోఫిలిమ్ తీస్తారని "వాపణ" రేగుతుంది.

నవుడూరు: సంక్రాంతినాడు హరిజనులంతా స్నానపానాదులచేసి పుణ్యంగా రామలింగేశ్వరస్వామివారిని దర్శనంచేసికున్నారు. —రాతయ్య.

మాటుమడుగు: భోగివందుగరోజు విద్యాపిపయమై మీటింగుజరిగి పేదపిల్లలకు పలకలు పంచిపెట్టారు. —విద్యార్థి.

లేగుంటపాడు: నేటివరకు పూరి కామందులుగా వుండినవారే ప్రజాసామదాయక సంస్థలో పెత్తందార్లుగా చేరుటవల్ల పేదజనం పదిరిల్లిపోతుంది. —హరిజనుడు.

* * *

మిల్లుకోటా! మిల్లుకామిల్లా ఒకరాను రావిలో పడిపోయింది. పాతాళలోకవేసి సైలాగండిస్వామీ. —హాకుడు,

కనగాల: మద్రాసుప్రభుత్వం ప్రవేశపెట్టినఖద్దురుస్కీము భారతదేశానికి సౌభాగ్యప్రదము. తిండినికల్పించే కల్పతరువు. అందరూ అనుసరించండి. —చలపతిరావు.

రామచంద్రుడు: కో. ఆపరేటివ్ స్టోరును నాశనంచేయాలనేబుద్ధి యేమానవునికైనా వుంటుందా? —చెన్నముడు.

అక్కినాడు (గుం. జి.): 'కస్తూరి' గ్రంథాలయాన్ని స్థాపించి ఆఖిల శ్రీరామకృష్ణయ్య, కొష్టూనాగిరెడ్డిగార్లను అధ్యక్ష కార్యదర్శులుగా యెన్నుకున్నారు. —కార్యదర్శి.

పంజాబు మద్రాసులలో శాంతిరక్షణచట్టం

పంజాబులో లీగర్లు ధిక్కరించారు: మద్రాసులో కమ్యూనిస్టుల అరెస్టు

పంజాబు ప్రభుత్వం క్రిమినల్ లా అమెండుమెంటు చట్టంక్రింద పంజాబు ముస్లింలీగుకుచెందిన నేషనల్ గార్డ్సును, రాష్ట్రీయ స్వయంసేవకసంఘాన్ని అక్రమ సంఘాలుగా ప్రకటించినది. మతప్రాతిపదికలపై ఏర్పడినసైన్యాల వృద్ధిచెందటం శాంతిప్రియులగు పౌరులకు భయప్రదకారణం కాగలదుకాబట్టి అట్టి సేనలను అరికట్టడానికి యిట్టి చర్య తీసుకోవలసి వచ్చిందని, ఏ రాజకీయపక్షాన్ని అణచడానికి ఇలాటి చర్యలు తీసుకోవడంలేదని ప్రభుత్వం ప్రకటించింది.

24 తేదీ లాహోరులోని ముస్లిం నేషనల్‌గార్డ్సు, రాష్ట్ర స్వయంసేవకసంఘ కార్యాలయాలను సోదాచేయుటకు పోలీసులువెళ్లినప్పుడు ముస్లింగార్డ్సు కార్యాలయంలో వున్న మియాన్ యిఫ్తికరుద్దీన్, వారి అనుచరులు సోదా జరుగకుండా సాత్వికంగా నిరోధించ పూనుకొన్నారు. యింతలో రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు ఖాన్ యిఫ్తికర్‌హుసేన్‌ఖాన్, ఫిరోజ్ ఖాన్‌నూన్ వచ్చి సత్యాగ్రహంతో నిరోధించ నిశ్చయించారు. పోలీసులు వారిని అరెస్టుచేసి ముస్లింనేషనల్ గార్డ్సు కార్యాలయాన్ని సోదాచేయగా దాదాపువెయ్యి శిరస్త్రాణాలు (హెల్మెట్లు) దొరికినవట. అంతేగాక వాలంటీర్లుధరించే అనేకరకాల బాడ్జీలుగూడా పట్టుబడినవి. వీటిపై కత్తి, డాలు, రివాల్వర్ బొమ్మలు చిత్రించివున్నవట. వీటన్నిటిని బట్టిచూస్తే పంజాబు ముస్లింలీగ్ పాకిస్థాన్‌సాధనకు సాయుధమైన సైన్య నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లు గోచరిస్తుంది.

లాహోరులోని రాష్ట్రీయ స్వయంసేవకసంఘాన్ని వర్ధిచేయగా సవిష్టమైనవేమీ దొరకలేదు. సోదా శాంతంగా సాగిపోయింది.

లీగ్‌నాయకులను పంజాబులో అరెస్టుచేసినందుకు పంజాబురాష్ట్రంలోఅంతా శాంతిరక్షణ చట్ట ధిక్కరణ జరిగింది. ప్రతిపట్టణంలో శాసనాన్ని ధిక్కరించి సభలు, ఊరేగింపులు జరిగాయి. రాష్ట్రంలో మొత్తం 600 మందిదాకా అరెస్టుకాబడినారు.

మొదటిరోజు అరెస్టుకాబడిన రాష్ట్ర లీగ్ అధ్యక్షుడు, సైప్రాయి కార్యవర్గ మాజీసభ్యుడు ఫిరోజ్ ఖాన్‌నూన్ ప్రభృతులు 27 తేదీ విడిపించబడ్డారు తిరిగి వారు శాసనాన్ని ధిక్కరించ బూనుకొని లాహోరులో పెద్దఊరేగింపుకు నాయకత్వం వహించగా, ప్రభుత్వం ముందు ఎలాటిచర్యలు తీసుకోకుండా, ఊరేగింపును అరమైలు సాగనిచ్చి చెదరగొట్టింది.

పంజాబులోని యీ ఆర్డినెన్సులను విమర్శిస్తూ దేశంలోని ముస్లింలంతా సభలు వుత్సవాలు జరిపారు.

తరువాత పంజాబ్‌ప్రభుత్వం లోగడ తాము ముస్లిం నేషనల్‌గార్డ్సుపైన, రాష్ట్రీయస్వయం సేవకసంఘం పైన విధించిన నిషేధాజ్ఞలను 28 తేదీ వుపసంహరించుకొన్నట్లు ప్రధాని ఖిజర్ హయ్యాత్‌ఖాన్ ప్రకటించారు.

ముస్లిం నేషనల్‌గార్డ్సు సంఘంపై నిషేధాన్ని ప్రభుత్వం వుపసంహరించుకొన్నా, రాష్ట్ర లీగ్‌ప్రముఖుల సమావేశంపై ప్రజలంపై ప్రవేశపెట్టబడిన నిర్బంధాలను సడలించేవరకు శాసనోల్లంఘనోద్యమం సాగించ పెద్దఎత్తున కార్యక్రమం నిర్ణయించుకొన్నారు.

ప్రత్యేక స్వచ్ఛందసేవాదళాలు విశేషంగా ఆయుధాలను సేకరిస్తున్నాయని, రాష్ట్రంలో కలహాలు యే క్షణంలోనైనా చెలరేగవచ్చుననే ఆందోళన రాష్ట్రంలోని మహమ్మదీయులలో, మహమ్మదీయేతరులలో ప్రబలింది. యిట్టి విపరీతవిపత్కర పరిస్థితులలో, ప్రజాశాంతి రక్షణోద్దేశంతో ప్రవేశపెట్టబడిన యీ చట్టాన్ని ఎంతమాత్రం సడలింపవీలుపడదని ప్రధాని ప్రకటించారు.

ఈ పరిస్థితుల్లో శాసనధిక్కారాన్ని చేయదలపెట్టిన నాయకులు 12 మందిని 29 తేదీ తిరుగ అరెస్టుచేసి రాష్ట్రంలో వివిధజైలులకు పంపారు. అరెస్టయినవారిలో సైప్రాయికార్యవర్గ మాజీసభ్యుడు ఫిరోజ్‌ఖాన్‌నూన్, వారి సతీమణి, లాహోరు కార్పొరేషన్ మేయర్, రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడుమొదలగు ప్రముఖులున్నారు. రాష్ట్రంలో పలుప్రాంతాలలో పెక్కుఅరెస్టులుగూడా జరిగాయట

మద్రాసురాష్ట్రంలో శాంతిరక్షణ ఆర్డినెన్సు

యీ ఆర్డినెన్సును గవర్నరు ప్రవేశపెట్టారు. యిది 23 అర్ధరాత్రినుండి అమలులోకి వచ్చింది. దీని ప్రకారం ప్రజాశాంతికి భంగకరమైన వ్యక్తులనితోచిన వారిని వారంటులేకుండా అరెస్టుచేసి, విచారణలేకుండా కాలపరిమితిలేక శిక్షించవచ్చు. బహిరంగ సభలను, వుత్సవాల్ను అరికట్టవచ్చు యీ చర్యలను జరిపించునప్పుడు అధికార్లపై ఏలాటి వింతమోపి దావావేయుటకు వీలులేదు. అవసరమైతే నిర్ణయించిన ప్రాంతంలో సాముదాయిక జరిమానా విధించుటకుగూడా యీశాసనంలోవుంది. యిదివరలో దేశరక్షణ చట్టంలో పోలీస్‌కు ఎంత అధికారం వుండెనో అంతే అధికారం యిప్పుడుగూడా వచ్చింది.

రాష్ట్రంలో శాంతి రక్షణ చట్టంక్రింద 23 తేదీ నుండి ఆంధ్రదేశంలో ప్రతి జిల్లా, పట్టణ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులు, రైతుసంఘ-ట్రేడుయూనియన్ ఆఫీసులు, వాటికి సంబంధించిన వ్యక్తులయిండ్లపై పోలీసుల దాడులు, సోదాలు, అరెస్టులు జరుగుతూనే వున్నాయి యీ నిషేధాన్ని తొలగింపవలసిందిగా మద్రాసు ప్రాంచే లేబర్‌వారు పండిట్ నెహ్రూకు తంతిద్వారా తెలియజేశారట. ఆంధ్రదేశంలో అరెస్టుకాబడిన కమ్యూనిస్టుల నందరిని వేలూరు జైలుకు తీసుకపోయారట.

అరెస్టయిన కమ్యూనిస్టులను వేలూరుకు తీసుకపోతూ గూడూరుస్టేషన్‌లురాగా పట్టణంలోని ప్రజలు చాలామందిచేరి నినాదాలు చేయ మొదలుపెట్టారు పోలీసులు లాఠీచార్జిచేశారు. జిల్లా చేనేతసంఘ కార్యదర్శి పి. రాఘవయ్యను, దూది కృష్ణయ్య, రావిలాలయ్యగార్లను అచ్చట అరెస్టుచేసి సొంతపూచీపై విడుదలచేశారు.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ తృతీయ మహాసభలు

ఫిబ్రవరి తే 7, 8, 9 దీలలో

— గుంటూరులో —

అధ్యక్షులు : ఆచార్య రంగా

ఆంధ్రరాష్ట్ర విద్యార్థినీ సమావేశం, జాతీయ కళాప్రదర్శనంగూడా వుండును.

—కార్యదర్శి.

ముఖ్య వార్తలు

స్పెషల్‌ఆఫీసర్ల నియామకం.

జిల్లాబోర్డు, మునిసిపాలిటీల ఎలక్షన్లు ఓటర్ల లిస్టులు సరిగా తయారుకావందువల్లను, విమ్మజాతులకు ఎక్కువ ప్రాతినిధ్యం యిచ్చుటవగైరా కార్యకలాపమున్నందునను జిల్లాబోర్డు, మున్సిపాలిటీలకు స్పెషలాఫీసర్లను నియమిస్తారని 21 తేదీ గజట్‌లో ప్రకటించారు. అంటే స్థానికసంస్థల ఎన్నికలు యీ యుగంలో జరుగవన్నమాట! శివోహం!!!

• • •

కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించవలసిన ఆవశ్యకతనుబట్టి, కాంగ్రెస్‌సంస్థను దృఢపరచడంకోసం అధ్యక్షుడు కృపలానీ అన్నిరాష్ట్రాలూ తిరుగుతారట. ముందుగా బీహార్. చెన్నరాష్ట్రాలు పోతారు.

• • •

ప్రజాపరిషత్తుకు పోయినవార్లు తిరిగిరావడం ఆలస్యంవల్ల మద్రాసుకాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం 28 నుండి 1 తేదీకి వాయిదా వేసికున్నారు ఇందులో టెక్స్‌టైల్‌విధానం, జమీందారీవిధానం రద్దు, మద్యపానవిషేధం విస్తరింపచేయుటం, హరిజన దేవాలయప్రవేశచట్టం మున్నగునవి చర్చకు వస్తాయట

• • •

పొన్నూరుసమీపం పొంద్రపాడు రేవువద్ద బకింగ్‌హాం కాల్వమీద బ్లాకుమార్కెట్టుకు వెళ్లుతున్న 122 బస్తాల ధాన్యాన్ని, ఆ సమీపమే బ్రాహ్మణకోడూరు వద్ద 40 బండ్లమీద పోతున్న 400 బస్తాలధాన్యాన్ని పోలీసులు స్వాధీనపరచుకున్నారట.

రించడం ప్రభుత్వ కర్తవ్యంగదా?

ప్రాజెక్టు నిర్మాణం జరుగకపోతే నష్టపడేదెవరు? రైతే కాదనేదెవరు? రైతు కాంకానికి ఆహారి అయ్యేదెవరు? రైతూ, రోడ కూలీలు - రైతుకూలీ ప్రజారాజ్యమే కాంగ్రెసులక్ష్యమై ఉంటే రైతుకూలీలకు ఉపకరించనివిధానం ఉండి యేమి ప్రయోజనం? రైతును సుఖింపజేయని ప్రభుత్వంఎందుకు?

ఈ ప్రాజెక్టునిర్మాణానికి ఈ సంవత్సరం బడ్జట్లోనే కొంతసొమ్ము ప్రత్యేకించి చురుకైనపనిని సాగించుటయు, ఆరికాహారోత్పత్తి స్కీములలో ఇదొక స్కీముగా తీసికొనుటయు కనిగిరితాలూకా ఇరిగేషన్ అభివృద్ధివిషయంలో దీనిని ప్రత్యేక నిర్మాణంగా పరిగణించుటయు ప్రభుత్వ సత్వరకర్తవ్యం, ఇది తప్ప రైతాంగం కాలు నిర్ణాకోడానికి "అన్యధా శరణం నాస్తి."

—దూళిపాళ్ల కృష్ణమూర్తి.

రాయలసీమలో జాతీయ ముస్లిం ప్రచారము.

రాయలసీమ జిల్లాలలో జాతీయ ముస్లిం ప్రచారముచేయు నిమిత్తము. ఆంధ్రరాష్ట్ర ముస్లింమజ్లిస్ కార్యదర్శి అబ్దుల్‌సలాంగారు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బలిరెడ్డి గారలు, ఈ నెల 12 వ తేదీ నుండి 18 వరకు పర్యటనము చేశారు.

బళ్ళారిజిల్లాలో, మొలగవల్లి ఆదోని, బళ్ళారి ప్రాంతాలలోను కర్నూలు జిల్లాలో పాతకోట, మునగాలపాడు, నందికొట్కూరు పాడుమంబాల గ్రామాలలో పర్యటనంచేసి, చాలాగ్రామాలలో బహిరంగసభలు జరిపి, స్వాతంత్ర్యపోరాటము ముస్లింలు తదితర రైతు సమస్యలపై ఉపన్యాసములుచేశారు.

గ్రామాలలోని, మహమ్మదీయులలో కొంత కదలిక కలిగిందని చెప్పవచ్చును.

యిండ్లస్థలము అమ్మకము

70 అంకణముల ప్లాటు. దక్షిణపు వాకిలి. కస్తూరిదేవినగర్ లో కట్టుబడికిసిద్ధము. బండి, మెట్టులు తెంపుకూడా విక్రయింపబడును.

వివరములకు:

వి. రామయ్య,

కస్తూరిదేవినగర్ - నెల్లూరు.

కావలి డి. ము. కోర్టులో.

O. S. No. 39 of 46.

వల్లికొండ రామసుబ్రహ్మణ్యం మైనరైనందున నెక్స్టుఫ్రెండు వల్లికొండ పర్వతవర్ధనమ్మ　　వాది.

(1) దేవిరెడ్డి సుబ్బారెడ్డి వగైరా (4) మన్నెరాం అనంతయ్య ముదివర్తిమజరా రాముడిపాలెం

ప్రతివాదులు.

యీనెంబరున వాది ప్రతివాదులమీద దావా తెచ్చియున్నారు 4-వ ప్రతివాదికి దావానోటీసుకున్ను, పిటీషన్ నోటీసుకున్ను తే 5—2—47 దీకి వాయిదా వేయబడియున్నది. వాయిదారోజు పగలు 10 గంటలకు కోర్టుకుహాజరై 4-వ ప్రతివాదిగారు ఆక్షేపణలు కోర్టులో చెప్పుకోవలసినది. లేనియెడల 4-వ ప్రతివాది పరోక్షమున తీర్మానింపబడును.

యం. వెంకటనారాయణయ్య.

వాదిప్లీడరు.

హరనాథ్ ముద్రాక్షరశాల.

515, సుబేదారుపేట - నెల్లూరు.

మీకు వలయు ఆహ్వానపత్రికలు, లెటరుహెడ్లు, బిల్లులు, నోటీసులు మొదలగు అచ్చుపనులు సొగసుగా, సకాలమునకు, న్యాయమైన చార్జీలకు తయారుచేసియివ్వబడును. మా చిన్న ముద్రణాలయమును ప్రోత్సహించ ప్రార్థన.

అన్యధా శరణం నాస్తి!

పందువగండి పాలేరు ఆనకట్టే కనిగిరి తాలూకా కాటక నివృత్తి

2 లక్షల ఖర్చుతో 30 వేల యకరాల సాగు

పాలేరు నదికి కనిగిరితాలూకా పందువవద్దనున్న ఆనకట్ట షుమారు 38 వం॥ క్రితం తెగి గండిపడిపోయినది వెన్వెంటనే రిపేర్లు చేయించకపోవడంచేత, ఆగండి ఇంకా పెద్దదై చాలాచోట్ల కాలువలతో సహా ఛిన్నాభిన్నమైపోయినది. అప్పటినుండి ఈ ప్రాంతంలో దాదాపు 30,000 ఎకరములు బంజరుగా ఉంటుటవల్ల పంటనున్నఅయినది. మెట్టపంటలే ఆధారముగుటచే వర్షం కురిసిన సంవత్సరంతప్ప తక్కిన సంవత్సరాలలో పంటపండనందున రైతులతో సహా ప్రజలందరూ కూటికి మాడుతున్నారు. రేషనింగ్ పెట్టడంవల్ల రేషన్‌షాపులో తప్ప ఇంకెక్కడా రైతుకు గింజలు పుట్టిపోగిలేదు. ఆ రేషన్‌షాపులకుగూడా సరిగా గింజలు వస్తలేక 3 వారముల కొకసారి ఒకవారమునకు మాత్రం ధాన్యం వస్తలు కావడంచేత మిగతా రెండు వారాలు పస్తు ఉండవలసివస్తున్నది. వస్తులుంటున్నారుగూడా.

ఇట్టి నానాఇక్కట్లు పడేతరుణంలో ఈ ఆనకట్ట రిపేరుచేస్తే ప్రభుత్వంవారు ప్రజలకెంతో జీవనాన్ని కల్పించినవారౌతారు. ప్రజలకు జీవనోపాధి ఏర్పడుటయేగాక పరిధాన్యం అవిరళంగా ఉత్పత్తియై, కాటకనివారణకు దోహదం ఇవ్వగలదు. ఈ 30,000 యకరములకు నీటిపారుదల అయిన పక్షంలో కాలుకు 60,000 పుట్ల వరిధాన్యం ఉత్పత్తికాగలదు ఇట్టి దివ్యతరమైన నీటి సహాయంచేయు నిమిత్తం ప్రభుత్వం త్వరలో సదరు ఆనకట్టను రిపేరు చేయుటగాని, అచ్చోట తటాకమును నిర్మించుటగాని చేసిన కనిగిరి తాలూకాలో చాలాభాగం సస్యశ్యామలంకాగలదు. ప్రభుత్వం ఇట్టి మహత్తర కార్యానికి త్వరలో ఉపక్రమించి ప్రజలకు జీవనాధారమును కల్పించుదురని ఆశిస్తున్నాం.

ప్రస్తుత స్థితుల ననుసరించి దీని నిర్మాణానికి, కనీసం రెండు లక్షలైనా ఖర్చుకాగలదు. రెండు కొండలమధ్య 1 1/2 ఫర్లాంగు కట్టవేస్తే అపూర్వమైన జలాశయంకాగలదు.

పాలేరునది తూర్పుకనుమంలో పుట్టింది మొదలు బంగాళాఖాతంలో కలిసేవరకు ఏలాటి ఆనకట్టయుగాని చెరువుగాని వేయబడియుండలేదు. ఎంతో నీరు వృథాగా సముద్రంపాలగుచున్నది. ఎంతనీరు ఈ నదిగుండా ప్రవహించుచున్నను ప్రజలు దాని ప్రయోజనమును పొందలేక పోతున్నారు.

నానాటికి కరువుహెచ్చుతున్నదిగాని తగ్గడంలేదు. వర్షములు లేక కొంతకాలం, అతివర్షాలవల్ల కొంతకాలం కాటక దేవత మనలను వెంటనంటియే యున్నది. ఇట్టి మహోగ్రకాటకాన్ని శీఘ్రమే నివా

మా బెజవాడ జాబు

నేతాజీ జయంతి — స్వతంత్ర దినోత్సవము — కమ్యూనిస్టులపైదాడి — స్థానికసంస్థల ఎన్నికలు

విజయవిహార్

నేతాజీ సుభాస్ చంద్రబోసు జయంతి. 23 తేదిన బెజవాడలో జయప్రదంగా జరిగింది. ఉత్సవం చూస్తే, స్వతంత్ర పోరాటముకు "సమరభూమికి సాగివచ్చే సైనికసోదరుల ఉత్సవమా" అనిపించింది. పది లారీలలో నారీ యలంకారాలు ధరించిన ప్రజా సైనికులు. వారివెనుక యేనుగ అంబారీపై నేతాజీ, జయపతాకాలు. ఆవెనుక ఆజాద్‌హింద్ సేనాదళం. వివిధపేటల వలంటీరు దళాలు దారులుతీరినవి. మోటారుపైనున్న శకటంపై 8 అడుగుల ఎత్తుగల నేతాజీప్రతిమను ఊరేగిస్తూ, బాగంటా నినాదాలతో, బిలిబరీర్యాండుతో, భజనపదకాలతో, గోసాయిం, సావుపుం రామభజనంతో ఒకరకంగానా - మైలు పొడుగు జనప్రవాహం. ఈ వుత్సవాలు సినిమా గూడా తీశారు.

సాయంత్రం బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది.

* * *

స్వాతంత్ర్య దినోత్సవం పూరంతటా, రాష్ట్రమంతటాగూడ నిరాడంబరంగా జరిగింది. కాని 'పులిసి కసై' పేరాక్రోశన పోనేపోయింది. యర్రబండలతో, ఉత్సవాలలో పూరేగాము. లీగువారు కొందరువ్వ చేయుకొలబ్లి నరిపోయిందిగాని, లేకుంటే గలాటా లేగా యటువంటివి యెక్కడైనా వస్తాయేమోనని ముందుగానే పూహించి, పటాటోపంలేకుండా స్వతంత్ర దినోత్సవం జరపమన్నారు రాష్ట్రపతి కృపలానీ.

ఐనా యర్రసిల్కకాయలు అట్టహాసం చేయటంలో అర్థమేమి? అల్లరులు, గలాటాలు జరగాలనే అంతరార్థమేనా? • • •

మద్రాసుప్రభుత్వం కమ్యూనిస్టులపై దాడిసాగిస్తున్నందుకు అభినందిస్తాం. కాని పోలీసులకు విశేషాధికారాలు ఒసంగుటను హర్షించము అనేదికపు అభిప్రాయం ప్రకటితమౌతున్నది.

ప్రజారక్షణ అర్డినెన్సు ప్రకటించవలసిన అవసరం లేకుండానే కమ్యూనిస్టుపార్టీవారిపై గట్టిచర్యలు తీసుకోడానికనేక ఆధారాలున్నాయి. వారిపత్రికలలో హింసను ప్రేరేపించుట, ప్రోత్సహించుట, బలపరచుట నిత్యం జరుగుతూన్నదే. యిది యే నాగరిక ప్రభుత్వము సహించదుగదా! ఐనా ప్రభుత్వపు నంకాయిసీనూర వినవిదే ప్రభుత్వచర్యను గురించి విమర్శింపరాదు. కమ్యూనిస్టుల అరెస్టుఅవశ్యకత బర్మాకెంతో, యిండియాకూ అంతేననుకుంటా!

* * *

ఏ అంతఃకారణంవల్ల స్థానికసంస్థల ఎన్నికలు యింతకాలం వాయిదాపడటం జరిగినా, బాహ్యకారణం మాత్రం నేటికి బయటపడిందండీ! సీట్లసంఖ్య పెంచుతారట - రిజర్వుసీట్లుగూడాటలెండి - అసెంబ్లీ ఓటర్లిస్టులే ఖాయపరుస్తారట, ఇందువల్ల యెన్నికలు వాయిదావేయుటం జరిగిందట.

కొత్తబిల్లు వుద్దేశ్యం "ఎన్నికలు వాయిదావేయుట"మే కాబోలు! కాకపోతే 'ఎన్నికలవాయిదా' ప్రసక్తి మాత్రమే వుంది ఎన్నికలు జరిపేవిషయంలేదు. యిక 'త్వరలోజరుపుట' అనే పదముండదు? "సాధ్యమైనంత త్వరలో జరుపుట"గూడ వుండదు? అనుకోవటంలో ఆశ్చర్యమేమి?

అంతఃకారణాల కనుగుణ్యంగానే, బాహ్యకారణాలు వుంటాయి! Face is the index of mind అన్నారుగదా!

ఈ నాటకమే యింక సాగేట్లయితే, మంత్రివర్గం మీదనే A. I. C. C. అధ్యక్షునకు అర్జీలు పోకతప్పవట! ప్రకాశంగారు మీరైన కలుగజేసుకోండి.

మిల్లుగుడ్డకు గజానికి చిలప

అర్ధరూపాయలెనే మిల్లుగుడ్డకుగూడ గజానికి చిలప సూరు యివ్వవలెనన్న శెట్టి శ్రీరాములుగారి అభిప్రాయాన్ని పట్టాభిసీతారామయ్యగారు బలపరిచినారు.

కమ్యూనిస్టులు సైరుకోసుకపోయినారా?

కోవూరుతాలూకా యల్లాయపాళెంలో కస్తూరిరెడ్డి తాలూకా ఒక యకరాభూమిలోని పంటను కమ్యూనిస్టులు దొమ్మిగా తీసుకపోయినారని పిర్యాదు.

నెల్లూరు జిల్లా

విద్యార్థికాంగ్రెసు తృతీయ వార్షికోత్సవ సభలు

అల్లూరులో ఫిబ్రవరి 15, 16 లలో

నెల్లూరుమండల విద్యార్థికాంగ్రెసు తృతీయ వార్షికసభలు ఫిబ్రవరి తే 15, 16 దుల్లో కోవూరు తాలూకా అల్లూరునందు జరుగును. సభకు కాంగ్రెసునాయకులు పలువురు విచ్చేయుదురు. ఎల్లరు సాయపడి సభలను జయప్రదము గావించండి.

ఆ. రా. జాతీయ ప్రెస్ వర్కర్సు ప్రతినిధుల సభ.

9–2–47 తేది తెనాలి నేషనల్ క్లబ్బులో పై సమావేశము జరుగును. జాతీయ ప్రెస్ వర్కర్సు యూనియన్ల ప్రతినిధులంతా యిదే ఆహ్వానంగా యెంచి సభకు రా ప్రార్థన.

కొస్పే వెంకటేశ్వర్లు,
అధ్యక్షుడు-ఆహ్వానసంఘం.

ఎయిడెడ్ ఉపాధ్యాయులయెడ మద్రాసు మంత్రివర్గంవారి చర్య

మద్రాసుప్రభుత్వంవారు ఎయిడెడ్‌టీచర్ల వేతనములు, ప్రభుత్వశాఖలకంటెను, స్థానికసంస్థల కంటెను కడు హీనముగా ఏర్పాటుజేసి ఇటీవల ప్రకటించియున్నారు. ఎయిడెడ్‌టీచర్ల దీనస్థితినిగుర్తించియున్న మంత్రివర్గం, కరువువేతనాల ఏర్పాటువద్దకు వచ్చేసరికి వారి ఏకమైన అభిప్రాయం బయటపడినది. దీనినిబట్టిచూస్తే విద్యాభ్యుదయాన్ని హృదయపూర్వకంగా వాంఛించక, అరికట్ట చూచుచున్నట్లున్నది. వంగతోటలో మామవలె ప్రవర్తించక వీరిని గూడ త్రోసివేయకుందురని ప్రార్థన.

—ధూళిపాళ్ల కృష్ణమూర్తి.

ప్రజాపరిషత్తులో ఉపసంఘాల నియామకం

ప్రజాపరిషత్తు రెండవ సమావేశంలో నెహ్రూ తీర్మానాన్ని ఆమోదించినతరువాత 72 మంది సభ్యులగల ఒక వుపసంఘాన్ని ఏర్పరచింది. అందులో 50 మంది అప్పుడే ఎన్నుకోబడ్డారు 22 మంది ఇంకా అధ్యక్షునిచే నామినేట్ చేయబడవలసివుంది వీరు ఏప్రిల్ ఆఖరులో సమావేశమై అయిదు వుపసంఘాలుగా విడిపోతారట. పశ్చిమోత్తర, అస్సాం సరిహద్దుల ప్రజలసమస్యల పరిశీలనకు, మినహాయింపు ప్రదేశాలసమస్య, మైనారిటీలసమస్య నిర్ణయించను, పౌరసత్వాల నిర్వచనప్రణాళిక తయారు చేయుట మొదలగు పనులలో పై అయిదు వుపసంఘాలు పనిచేయగలవట.

పరిషత్ వుపాధ్యక్షుడుగా హెచ్. సి. ముఖర్జీగారిని ఎన్నుకొన్నారు. పరిషత్ రెండవ సమావేశం 25 తేదితో పూర్తయింది. తిరిగి ఏప్రెల్ 15 తేది తరువాత అప్పుడు ఆవిధవుపసంఘములు తమ రిపోర్టులను పరిషత్తుకు అందజేస్తవి ఆ తరువాత పరిషత్తు సెషన్లుగా విడివడి పోతుంది.

భాషాప్రయుక్తరాష్ట్ర తీర్మానం యీ సారికిగూడా వాయిదా పడింది.

గాంధీజీ శాంతియాత్ర

గాంధీజీ నౌఖాలీ, త్రిపురజిల్లాలలో మతసామరస్య సాధనోద్దేశంతో ప్రారంభించిన మైత్రీయాత్ర యీ రోజుతో నెలపూర్తవుతుంది. యీ 30 రోజులలో బాపూజీ 30 గ్రామాలలో సంచరించి గ్రామప్రజల హృదయాలలో మత సామరస్యప్రభావాన్ని నూరిపోసి, గ్రామాలలోని హిందూ-మహమ్మదీయసోదరులు వెనుకటివలె సోదరభావంతో మెలగునట్లు చేశారు. యిప్పటివరకు గాంధీజీయాత్ర దిగ్విజయమందిందనే చెప్పవలసివుంది. ఫిబ్రవరి 1 తేదినుండి రోజుకు రెండు గ్రామాలుసంచరిస్తారు.

ధాన్యంధర పెంచవలెను

ప్రస్తుతం రైతు కొనవలసివచ్చే అవసర వస్తువుల ఖరీదులన్నీ ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్లను, సేద్యమునకుగాను అయ్యేకూలీలు మరింత యెక్కిపోయినందునను, నీటికిరోదు యీ సంవత్సరం వర్షాలవర్షాలులేక పంట తగ్గిపోయినందునను ప్రభుత్వం ధాన్యంధర మణుగు రు 9-0-0 లు చేయడం చాలతక్కువని, రైతులకు నష్టదాయకమని భావిస్తున్నారు. ఇతరరాష్ట్రాలకన్న మనరాష్ట్రంలో ధాన్యంధరను అడ్వయిజరీ ప్రభుత్వంవారు తక్కువచేసియుండినారు. ఆ ధరను యీ ప్రజాప్రభుత్వంగూడా వుంచడం సమంజసంకాదు. కనీసం మణుగుధర రు 7-12-0 లన్నా పెట్టవలసిందిగా రైతులం కోరుచున్నాము.

—తేటూరు సుబ్బరామిరెడ్డి.

యేకులు అమ్మబడును

ఏకులు, కదుర్లు, రాట్నములు సరఫరా చేయబడును. వడికినసూలు నేయించిఇవ్వబడును.
వివరములకు: బచ్చు శ్రీరాములుశెట్టి.
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.

శ్రీకృష్ణా & కంపెనీ

పొగాకు వ్యాపారము
ట్రంకురోడ్డు — నెల్లూరు.
(టౌన్ హాలు ప్రాంతమున)
యిచ్చట శ్రేష్ఠమైన త్రోవగుంట పొగాకు టోకుగాను - చిల్లరగాను అతి సరసమైన ధరకు దొరకును.
సి. వి. ఆర్. క్రిష్ణరావు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 ఔ॥ సీసా రు 3–0–0.
ఆరోగ్యసుధ సమస్తసెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4–0–0.
స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4–0–0.
Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి :: (M.S.M.RY.)

డాక్టర్ పెంచలస్ చర్మరంజన్ (రిజిష్టర్డ్)
చర్మరోగములకు
చర్మరంజన్ డిపో నెల్లూరు

స్వర్ణోత్సవ - ఆగమనసందర్భంలో



పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతము
ఏబది ఏండ్లుగ ప్రజాలోకమునకు అమూల్య సేవజేయుచు ప్రజలఆరోగ్యమును పెంపొందించుచు, ఆనంద సంతృప్తులను కల్గించి, ప్రజానురంజకమై నదని వెల్లడించుటకు గర్వించుచున్నాము.
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
టి. నగర్... మద్రాసు.
EASTERNS 379

పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బారనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7–0–0.
డాక్టరు బొమ్మా కేశవులు
పక్షవాత స్పెషలిస్టు - సంతపేట నెల్లూరు.

ఈశ్వర్ రత్నపురుషలేహ్యం
ఆంధ్రదేశమునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్సు
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు,
గ్యారంటిచికిత్స క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు.
బి. రెడ్డి & కో., (రిజిష్టర్డు) 30
గోపాలపురం, తూ. గో. జిల్లా,
వయా తణుకు. M. S. M.

జీవమిత్ర సీసా 1-కి రు. 1–8–0
వల్లనైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.
యస్. ఎ. శాస్త్రి అండ్ కో.,
ముప్పవరం, పెదచెర్లోపల్లి (వయా) ఒంగోలు.

సుధాచంద్రిక.
"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"
అన్నిచోట్ల దొరకును
శ్రీ రససముద్రం ఫార్మసీ.
రావణాయపేట :: రాజమండ్రి.

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.